VISALAANDHRA Phone No. 75301 ★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705135

సంపుటి 27 సంచిక 53 | విజయవాడ 25—6—1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

బెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌గా హబీబుల్లా ఎన్నిక

కలకత్తా జూన్ 24

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్‌గా మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీ సయ్యద్ అబ్దుర్ మన్సూరీ హబీబుల్లా నేడు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు

తాత్కాలిక స్పీకర్ శ్రీ వినయకృష్ణ చౌధరి శ్రీ హబీబుల్లా ఎన్నికను ప్రకటించగానే పక్షాలకు అన్ని వర్గాల సభ్యులు హర్షధ్వానాలు చేశారు

జులై 15 నుండి రిలే నిరాహారదీక్షలు

రాష్ట్ర చేనేత కార్మికుల అసోసియేషన్ నిర్ణయం

హైదరాబాదు, జూన్ 24

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు రక్షణ పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ జులై 15 నుండి నిరాహార దీక్షలు ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల అసోసియేషన్ కార్యవర్గం నిర్ణయించింది. ఈ నెల 19 వ తేదీన కార్యవర్గం సమావేశమై పై మేరకు నిర్ణయించింది.

నిరాహారదీక్షలను జయప్రదం చేయవలసిందిగా చేనేత కార్మికులకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గం విడుదల చేసిన ప్రకటన ఈ క్రింది విధంగా వుంది:

ప్రస్తుతం చేనేత పరిశ్రమ తీవ్రమయిన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. చేనేత కార్మికుల జీవన పరిస్థితులు దుర్భరంగా తయారయ్యాయి.

నూలు, రసాయనాలు, రంగులు ధరలు కనీ వినీ ఎరుగని స్థాయికి పెరిగాయి. 1975 సంవత్సరంనుండి ధరలు పెరుగుతునే వున్నాయి.

నూలు ధర మూడు శాతం పెరిగింది. రసాయనాల ధరలు 3 నుండి అయిదురెట్లు పెరిగాయి. పలితంగా అనేక మంది చేనేత కార్మికులు ఉపాధిని కోల్పోయారు. దీనితో పాటు మార్కెట్‌లో ప్రతిష్టంభన ఏర్పడిన దృష్ట్యా రామన్న నేతల్ అనేక మంది చేనేత కార్మికులు ఉపాధిని కోల్పోయే ప్రమాదం వుంది. ఎగుమతికి సంబంధించిన వస్త్రాల పరిస్థితి కూడా ఇదే విధమైన దయనీయ స్థితిలో వుంది. వీటన్నిటి పలితంగా చేనేత కార్మికులు వలసలు వెళుతున్నారు. పరిశ్రమ, కార్మికుల దయనీయ దుస్థితి రాష్ట్ర చేనేత కార్మికుల అసోసియేషన్‌కు ఆందోళన కలిగిస్తున్నది.

వీరి పరిస్థితులను మెరుగు పరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని గట్టిగా అభిప్రాయ పడుతున్నది:

1. 1975 సంవత్సరం స్థాయికి నూలు ధరలు తగ్గించాలి. రంగులు, రసాయనాలు, ఆర్థ నీడ్కా ధరలను తగ్గించాలి.

2 ముడిసరుకుల సంక్షేమ క్రమ బద్ధం చేయాలి.

3 ఆంధ్రప్రదేశ్‌లో వుత్పత్తి అయ్యే మద్రాసు చెక్ షర్టింగ్‌ను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

4 చేనేత సహకార సంఘాల నుండి వస్త్రాలను అప్కో కొనుగోలు చేసేటట్టు చూడాలి తిరిగి ఉత్పత్తి ప్రారంభించటానికి అవకాశాలు కల్పించాలి.

5. కంట్రోలు వస్త్రాల వుత్పత్తి వధ కాలు సమర్థవంతంగా అమలు చేయాలి.

6. చేనేత పరిశ్రమకు సంబంధించిన ముడి వస్తువులపై కొనుగోలు పన్నును రద్దు చేయాలి

7. సహకార సంఘాలకు, జిల్లా ఉత్పత్తి దార్ల సహకార మార్కెటింగ్ సొసైటీలకు వెంటనే రిబేటు చెల్లించాలి.

ఈడిమాండ్ల సాధనకు జులై 15 నుండి ప్రారంభించవున్న రిలే నిరాహార దీక్షలలో రాజకీయ, సైద్ధాంతిక అనుబంధాలతో నిమిత్తం లేకుండా చేనేత కార్మికులంతా పాల్గొనాలి. ఈ ఆందోళనకు కోస్గాటు యిచ్చాలని చేనేత పరిశ్రమ యజమానులకు కూడా కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రతిపక్షాలతో భుట్టో చర్చలు

రావల్పిండి, జూన్ 24

పాక్ ప్రతిపక్ష జాతీయ సంకీర్ణతో ప్రధాని భుట్టో గత రాత్రి రెండు గంటల పాటు చర్చలు జరిపారు. అయితే సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై అభిప్రాయ భేదాలు తొలగలేదని తెలుస్తున్నది

అయితే కొద్ది రోజులలో ఒప్పందం కుదరవచ్చునని రెండు పక్షాలు తెలియజేశాయి.

భుట్టో విదేశీ పర్యటననుండి తిరిగివచ్చిన తరువాత కొద్ది గంటల తరువాత చర్చలు ప్రారంభ మయ్యాయి.

విజయవాడలో శ్రీ రాజేశ్వరరావు జనరల్ బాడీ

విజయవాడ, జూన్ 24

కృష్ణా జిల్లా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం ఈ నెల 26 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు యిక్కడి హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుంది. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు సమావేశంలో ప్రసంగిస్తారు.

పోలవరం బ్యారేజి పై డిసెంబరు చివరకు నివేదిక

అసెంబ్లీలో మంత్రి శ్రీకృష్ణమూర్తినాయుడు సమాధానం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 24

పోలవరం బ్యారేజి నిర్మాణంపై సర్వే నివేదిక డిసెంబరు చివరి నాటికి అందుతుందని, నివేదిక అందిన వెంటనే అరిన పంచవర్ష ప్రణాళికలో చేర్చటానికి కేంద్ర ప్రభుత్వం అమోదానికి పంపుతామని ముఖ్యమంత్రి తరపున మద్యతరహా నీటి పారుదల మంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడు శాసనసభలో తెలిపారు.

వర్గోన్నతుల సమస్యలపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు వంకా సత్యనారాయణ, మందపాటి నాగిరెడ్డి వర్గోన్నతుల ఆయన సమాధానం చెపుతూ బ్యారేజి నిర్మాణానికి సంబంధించిన విభిన్న అంశాలు రిపోర్టు అందిన తరువాతనే తెలుస్తుందని అన్నారు. కనీసం రు 200 నుండి రు 250 కోట్లు ఖర్చు అగుతుందని తాను భావిస్తున్నానని మంత్రి అన్నారు.

ఈ బ్యారేజి నిర్మాణంవల్ల విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ, ఉక్కు ఫ్యాక్టరీలకు విడు సరఫరా అవకుండేకాక, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లో 18 లక్షం ఎకరాల సాగుకు అవకాశమున్నందున వర్షభుత్వంకూడా ప్రాజెక్టు నిర్మాణానికి తీవ్రంగా వర్షయత్నిస్తున్నదని మంత్రి అన్నారు.

సర్వేను సత్వరం పూర్తిచేయటానికి అదనంగా యూనిట్లను ఏర్పాటుచేసే వర్షతిపాదన లేదని శ్రీ వంకా సత్యనారాయణ అనుబంధ వర్షశ్నకు సమాధానంగా తెలిపారు.

గోదావరి జలాల విషయంపై తుది వరి ప్యాకేజి కుదరనందున వర్షస్తుతం ఎలాంటి చర్యలు చేపట్టటంలేదని అన్నారు.

ఉపాధి చట్టాలు ఉల్లంఘించిన 5038 సంస్థలు

హైదరాబాద్, జూన్ 24

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల [ఉద్యోగాల భాషిలను నిర్బంధంగా తెలిపే] చట్టం ఉల్లంఘించిన ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలపై 1977 మే మాసాంతం వరకూ 124 ప్రాసిక్యూషన్‌లను వివిధ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్లు కోర్టుల్లో దాఖలు చేశారు.

ఈ చట్టాన్ని ఉల్లంఘించిన 5038 సంస్థలకు షోకాజ్ నోటీసు లిచ్చామని విన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వంకా సత్యనారాయణకు కార్మికమంత్రి శ్రీ అంజయ్య తెలిపారు. [వి. వి.]

జైల్లో శాసన సభ్యుని ప్రమాణ స్వీకారం

కలకత్తా జూన్ 24

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికైన నక్సలైట్ నాయకుడు శ్రీ సంతోష్ రాణా మిడ్నాపూర్ జైలులోనే ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జ్యోతి బసు విన్న ఇక్కడ తెలియ జేశారు.

ఆయనపై ఇతర రాష్ట్రాల్లో కూడా కేసులు పెండింగ్‌లో వున్నందున విడుదల చేసేందుకు వీలు పడలేదన్నారు.

అసెంబ్లీ స్పీకర్ ప్రత్యక్షంగా వుండి ప్రమాణ స్వీకారం చేయిస్తారని శ్రీ జ్యోతి బసు అన్నారు.

జూన్ 25 న మహిళలచే అధికధరల వ్యతిరేక ప్రదర్శన

విజయవాడ, జూన్ 24

అధిక ధరలకు వ్యతిరేకంగా రేపు మధ్యాహ్నం మూడు గంటలకు పట్టణ మహిళా సమాజ ఆధ్వర్యాన యిక్కడ ప్రదర్శన జరుగుతుంది.

పామిడిపాడు భవన్‌నుండి ప్రదర్శన ప్రారంభమై సబ్‌కలెక్టరు కార్యాలయానికి చేరుతుంది. అక్కడ మెమొరాండాన్ని ప్రదర్శకులు సబ్‌కలెక్టరుకు సమర్పిస్తారు.

విశాఖకు గోదావరి జలాల మళ్ళింపుకు నిధులు కేటాయించని ప్రభుత్వ వైఖరి

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సన్యాసిరావు విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూన్ 24

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంవల్ల రాష్ట్ర ప్రభుత్వ అంచనాల వైపరీత్యానికి, గోదావరి జలాలను విశాఖకు మళ్ళించే పథకానికి ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోవడం నిదర్శనమని నేడు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు విమర్శించారు.

బడ్జెట్ పై అయిదవ రోజు చర్చలో శ్రీ సన్యాసిరావు పాల్గొంటూ రాష్ట్ర ప్రజలు ఆశించిన ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన బడ్జెట్‌లో లేకపోవడంవల్ల నిరాశను వ్యక్తం చేశారు.

గత ఆరు నెలలుగా విశాఖ రేవులో పడుకుల రవాణా జరగనందున కొన్ని వేల కార్మికుల పొట్టల్లో పాల్గొంటూ; పట్టు పరిశ్రమలో వుంది కార్మికులు నష్టపోతున్నారని, రేవును అభివృద్ధిచేసి, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పొగాకు, బొగ్గును మద్రాసు నుండి కాక, విశాఖ నుండి ఎగుమతి చేయటానికి వీలు కల్పించాలని కోరారు.

బడుగుజాతి ప్రజలు క్యార్ సొసైటీలను ఏర్పరచుకొని జీవనోపాధి కల్పించుకొని వాటిని గమనిస్తూ తరలించాలని. హెక్టారుకు రు 1000 ల పీజు విధించడం అన్యాయమని ఆయన అన్నారు

శ్రీ చేకూరి కాశయ్య ప్రసంగిస్తూ ప్రస్తుత బడ్జెట్ నిరసంగా వుందని అన్నారు.

ముఖ్యమంత్రి పదవినుండి వైదొలగి కాంగ్రెసును విలీనట్టుకోవాలని చెప్పాడు. ముఖ్యమంత్రి చుట్టూ కొంతమంది మంత్రులు "కాకి"లాగా తయారై రాష్ట్రాన్ని పాలిస్తున్నారని శ్రీ కాశయ్య విమర్శించాడు.

పంజాబ్‌గాంధీ కొత్తగూడెం రాక పండర్భంగా హెలిపాడ్ నిర్మాణానికి వినియోగించిన గిరిజనులకు చెందిన భూములకు న్యాయమైనదిగా మాగాణిభూమి లిప్పించాలని చెప్పాడు.

వాస్తు శాస్త్రంపేరుతో ప్రభుత్వ భవనాల నిర్వహణకు పెద్దమొత్తాలను ఖర్చుచేస్తున్నారని అన్నారు.

కాంగ్రెసు చీఫ్‌విప్ శ్రీ ఎ. వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నదని, రేవుల అభివృద్ధిచేసి, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పొగాకు, బొగ్గును మద్రాసు నుండి కాక, విశాఖ నుండి ఎగుమతి చేయటానికి వీలు కల్పించాలని కోరారు.

నిరుద్యోగులుగా 977 మంది

వ్యవసాయ పట్టభద్రులు

శ్రీ చొక్కారావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జూన్ 24

రాష్ట్రంలో నిరుద్యోగులుగా 977 మంది వ్యవసాయ పట్టభద్రులు వున్నారని ప్రస్తుతం వదవులలో వున్నవారికి ప్రమోషన్‌లు వస్తే తప్ప, వీరికి తీసుకునేందుకు ఖాళీలు లేవని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ చొక్కారావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

అయితే నిరుద్యోగులుగావున్న వారిలో షెడ్యూలు తరగతులు, కులాలకు చెందిన వారెవ్వరూలేరని. వారి కొరకు కేటాయించిన 51 ఖాళీలు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఖాళీగానే వున్నాయని మంత్రి చెప్పారు.

వ్యవసాయ పట్టభద్రుల నిరుద్యోగాన్ని తగ్గించటానికి కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరినట్లు అందుకుకూడా కొన్ని పథకాలను రూపొందించామని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కోర్కెను కేంద్రం అంగీకరిస్తే 250 మంది ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఇందుకు అయ్యే ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వం నాల్గవ వంతు భరించాల్సి వుంటుందని మంత్రి అన్నారు.

బీహారులో జనతాపార్టీ మంత్రివర్గ ప్రమాణస్వీకారం

పాట్నా, జూన్ 24

బీహార్‌లో కర్పూర్ ఠాకూర్ నాయకత్వానగల 9 మంది సభ్యుల జనతాపార్టీ మంత్రివర్గం నేడు ప్రమాణస్వీకారం చేసింది.

రాజభవన్‌లో రాష్ట్ర గవర్నర్ శ్రీ జగన్నాథ్‌కౌశల్ ముఖ్యమంత్రి శ్రీ ఠాకూర్, ఆయన మంత్రివర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

రాజభవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన షామియానాలో ప్రమాణస్వీకార వుత్సవం జరిగింది. ఈ సందర్భంగా కుండపోతగా వర్షం కురియడంతో ప్రమాణస్వీకారోత్సవానికి అంతరాయం ఏర్పడింది. ఉత్సవానికి హాజరైనవారంతా తడిసిపోయారు.

ముఖ్యమంత్రిగా శ్రీ ఠాకూర్‌తోపాటు శ్రీయుతులు కైలాసపతిమిశ్రా, జాగేశ్వర్ మండల్, కపలదేవ్‌సింగ్, ఠాకూర్ ప్రసాద్, అనూప్‌లాల్‌యాదవ్, శ్రీమతి సుమిత్రాదేవి, పచ్చిదానంద్ సింగ్, బిరీహూస్సేన్‌ల ప్రమాణస్వీకారం చేశారు.

సోమవారం నాడు మంత్రివర్గాన్ని విస్తరిస్తామని ప్రమాణ స్వీకారం అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు. యితర మంత్రుల జాబితాకు కేంద్ర అధిష్ఠానవర్గం అమోదంపొందేందుకు ఆయన నేటి మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

తన మంత్రివర్గ సభ్యుల సంఖ్య 32 కు మించదని ఒక వర్గానికు సమాధానమిగా ఆయన చెప్పారు. రెండు దాంతరల తన మంత్రివర్గంలో శాసనమండలి నుండి కొంత మందిని చేర్చుకుంటానని అన్నాడు. మైనారిటీలకు, హరిజనులకు ఆదివాసులకు, మహిళలకు తగిన ప్రాతినిధ్యం యివ్వబడుతుందని అన్నారు.

హరియానా మంత్రివర్గ విస్తరణ

చండీగఢ్, జూన్ 24

చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీగా శ్రీ జగన్నాథ్‌ను చేర్చుకోవడంద్వారా హరియానా ముఖ్య మంత్రి శ్రీ దేవీలాల్ తన మంత్రి వర్గాన్ని విస్తరించారు.

తన కార్యాలయంలో శ్రీ జగన్నాథ్ చేత ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు.

1967 లో శ్రీ రావుబీరేంద్రసింగ్ మంత్రివర్గంలో శ్రీ జగన్నాథ్ ఇదే పదవిని నిర్వహించారు.

గ్రామీణ కార్మికులకు భీమా సౌకర్యం

న్యూఢిల్లీ, జూన్ 24

గ్రామీణ కార్మికులకు ఉద్యోగుల భీమా పథకాన్ని విస్తరించే విషయం కేంద్రం పరిశీలిస్తున్నది.

అయితే ఈవిషయంపై నిర్దిష్ట ప్రతిపాదన ఏదీ రూపొందించుకోలేదని రాజ్యసభలో శ్రీ బోల్రాజసాదీకు కార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ నేడు తెలిపారు.

అస్పృశ్యత పాటిస్తే ఎన్నికల్లో పోటీకి అనర్హతగా ప్రకటిస్తూ చట్టానికై డిమాండ్

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు

జనతా పార్టీ నాయకులు శ్రీ అయ్యపురెడ్డి అడ్డుపుల్ల

హైదరాబాదు, జూన్ 24

రాష్ట్ర ఉభయ శాసన సభలకు, పంచాయతీరాజ్ సంస్థలకు సభ్యులుగా ఎన్నికయ్యే అవకాశానికి అనర్హులుగా అంటరానితనము పాటించే వ్యక్తులను ప్రకటించే దానికి, నిర్మాణ చట్టాన్ని ప్రవేశ పెట్టే విషయము కొరకు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి నేడిక్కడ శాసన సభలో వేసిన ప్రశ్నను అనుమతించడం సబబు కాదని శాసన సభ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఇ. అయ్యపురెడ్డి స్పీకర్‌ను అర్థించాడు.

పాయింట్ అఫ్ ఆర్డర్‌లో అడ్డు తగలడానికి ప్రయత్నించిన జనతా నాయకుని చర్యను కమ్యూనిస్టు, మార్క్సిస్టుపార్టీల సభ్యులతోపాటు ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వి. వి. కె రావు, కాంగ్రెసు సభ్యులు శ్రీ శ్రీనివాసులురెడ్డి తీవ్రంగా విరసించారు

భూస్వాముల దౌర్జన్యాలకు బలైపోతున్న పంపుటనలు, పేద ప్రజలను అణచడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్న సమస్యపై తగిన చర్య చేపట్టడానికి సహకరించే ఒక ప్రశ్నను సభ పరిధిలో లేదనే పేరుతో చర్చకై రానివ్వకుండా శ్రీ అయ్యపురెడ్డి ప్రయత్నించడం పలువురు సభ్యులు లోపభూయిష్టంగా భావించారు.

అంటరానితనం పాటించే వ్యక్తులను, ప్రజా సంస్థలను అనర్హులుగా ప్రకటించే అర్హత ఈ సభకు లేదు గనుక ప్రశ్న అసంబద్ధమైనదన్న శ్రీ అయ్యపురెడ్డి పాయింట్ అఫ్ ఆర్డర్‌పై పలువురు సభ్యులు పలు పాయింట్ అఫ్ ఆర్డర్‌లను లేవనెత్తారు.

నిబంధనల ప్రకారం అనుమతించబడిన ఒక ప్రశ్నను దాని అనుమతిపై చర్చించడానికి వుందా, ఇల్లా ఇక్కడ చర్చించవద్దా అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి పాయింట్ అఫ్ ఆర్డరు లేవనెత్తారు.

శ్రీ అయ్యపురెడ్డిగారు సభ పరిధి పేరుతో అడ్డు తగలడం మంచిది కాదు. అనేక విషయాలు బాధ్యతాయుత సభగా మనం చర్చించి, మన పరిధిలో లేని విషయాలను కేంద్రానికి రికమెండ్ చేస్తాము. ఇది సక్రమమైనదేనని, ప్రశ్నించిన శ్రీ మందపాటి నాగిరెడ్డి సమర్థించారు.

సభలోని ఒక సభ్యుడు సభ బాధ్యతను ప్రశ్నించే హక్కు వుందా అని శ్రీ సి.వి.కె. రావు పాయింట్ అఫ్ ఆర్డర్‌ను లేవదీశారు. తీవ్రమైన ప్రజాసమస్యలను, భూస్వాముల దౌర్జన్యాలను సభ దృష్టినుండి అడ్డుకొట్టే పనిగా వుందని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ విమర్శించారు.

బాధ్యతాయుతమైన సభ చర్చించాల్సిన విషయమని మార్క్సిస్టుసభ్యులు శ్రీ ఓంకార్, ప్రశ్నకు అడ్డు తగలడం "సభహుందా" పేరుతో భూస్వాములకు మొగ్గుచూపడమని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

స్పీకర్ స్థానంలోని డిప్యూటీ స్పీకర్ శ్రీ రహబక్‌అలీ సభ్యులు ఎలవుపాయింట్ అఫ్ ఆర్డర్‌లను చిన్న తరువాత ప్రశ్నను జాగ్రత్తగా పరిశీలించి అసంతరపే అమోదంపడం జరిగిందని ఇకదీనిపై చర్చ కొనసాగడానికి వీలులేదని రూలింగ్ యిచ్చిన అనంతరం చర్చ వద్దమణిగింది.

ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ లెజిస్లేటర్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి అధికారం వుంది. సహకార సంఘాలు, ప్రభుత్వం నియమించే బోర్డు అఫ్ డైరెక్టర్లను సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పరిధిని అమలుపరచడానికి పరిశీలిస్తామని హామీ యిచ్చారు. ఇప్పుడున్న చట్టాన్ని ప్రత్యేకంగా అంటరానితనం నిర్మూలన పాతివడికగా రూపొందిస్తామని శ్రీ రంగారెడ్డి చెప్పారు

కాంగ్రెస్‌లో ఐక్యత, క్రమశిక్షణకు శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూన్ 24

కాంగ్రెస్ ఐక్యత, అంతర్గత క్రమశిక్షణను పటిష్టం చేసి, గత కొద్ది సంవత్సరాలుగా వచ్చిన అపనమ్మకం దూరంగాలిచి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడి అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమీక్షకై 7 గంటల పాటు జరిగిన కార్యవర్గసమావేశం ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగించారు. వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు స్థితి మెరుగయిందని రాష్ట్రపార్టీ నాయకుల నివేదికలు తెలియాయి అయితే ఆంతర్గత సమస్యలు జరగకుండా ఉంటే పార్టీ మరింత బలపడుతుందని పోయేదని అభ్యర్థికులు భావించారు.

వారు ప్రజల విశ్వాసం చూరగొనాలని బ్రహ్మానందరెడ్డి అన్నారు త్వరలో జిల్లా రాష్ట్రస్థాయి మహాసభలను సూచిస్తూ అధ్యక్ష కార్యక్రమం చేపట్టాలన్నారు

ఎ.ఐ.సి.సి. పార్లమెంటరీపార్టీ లకు భవిష్యత్‌లో మరింత సమన్వయాల అవసరమున్నదు

సోమవారానికి శాసనసభ సమావేశం వాయిదా

హైదరాబాద్ జూన్ 24

శాసనసభ సమావేశాలను సోమవారం ఉదయానికి నేడు వాయిదా వేశారు.

7 వ క్లాస్ వారికి మోడరేషన్

త్వరలో ఉత్తర్వులు

హైదరాబాద్, జూన్ 24

ఇటీవల సెకండ్ క్లాస్ పరీక్షలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మోడరేషన్ మార్కులిచ్చే విషయమై రెండు మూడు రోజుల్లో ఉత్తర్వు లిస్తామని విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు విన్న అసెంబ్లీలో చెప్పారు.

సుల్తాన్ బజార్‌లో ఒకాని (మజ్లీస్) సావధాన తీర్మానానికి ఆయన సమాధానమిచ్చారు.

విద్యార్థులకు గ్రేస్ మార్కులిచ్చేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే ఎన్ని మార్కులు కలపాలన్న విషయం నిర్ణయించాల్సి వుంది. ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి అన్నారు.

ఇంద నగరాలలో పరీక్షలు పాసయినవారి శాతం గత ఏడాదికంటే యెక్కువగా ఉందన్నారు.

అంతకు ముందు శ్రీ ఓంకార్ ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ యీ ఏడాది ప్రయోగాత్మకంగా పేపరు సెంటర్లు నడిపి అన్సర్ పైన్రిమరీ స్కూళ్ళను అప్ గ్రేడ్ చేసే అవకాశం లేదన్నారు.

హైద్రాబాద్‌లో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు బృహత్ పథకం

—విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు వెల్లడి

హైదరాబాదు జూన్ 24

హైదరాబాద్‌లో సైన్సు మ్యూజియం ఏర్పాటుకు బృహత్ పథకాన్ని రూపొందించడం జరిగిందని విద్యా శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు తెలియజేశారు

ఇటీవలయిక్కడసచివాలం కమిటీరూంలో జరిగిన సైన్సు మ్యూజియం జనరల్‌కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూఆయన పై విషయాన్ని తెలియజేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి, ప్రభుత్వరంగసంస్థల నుండి ఇందుకోసం విరాళాలను వసూలు చేయటం జరుగుతుందని అన్నారు మొదటి మూడు సంవత్సరాలలో ఈ మ్యూజియంపై రు 23 32 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు.

సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి యస్. కాడ్రి సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్ వి. కృష్ణన్. పోలీ గ్రాఫిక్ ఆపరేషన్ నిర్వహణ నిమాకమిషనను శ్రీ యస్. భగవాన్‌దాసు తూగార్య సర్వే సూపరింటెండెంటు తెమిస్తు శ్రీ కె. వి. రావు, సెంట్రల్ డిపెన్స్ శాఖ ప్రతినిధిగా శ్రీ ఎన్. కె వాసుదేవ్ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ సి. ఎస్ రెడ్డి ఉపాధికల్పన సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ ఎం. వి. సదరాములు పాల్గొన్నారు.

బీడీలపై పన్ను పెంపుకు ఆర్థిక మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 24

బీడీలపై పన్ను పెంపును అర్థికశాఖ మంత్రి శ్రీ హెచ్. యం. పటేల్ విన్న లోక్ సభలో సమర్థించారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ బీడీలు విత్యావసరవస్తువులు కాదని, అంతేకాక ఆరోగ్యానికి ఎంతో హాని చేస్తాయని చెప్పారు.

ఏమైనప్పటికీ డ్యూటీ పెంపుదల 10 బీడీలకు ఒకపైసా కంటే అధికంగా వుండదని, ఈ పెంపుదలను భరించడానికి వినియోగదార్లు వెనకాడుతారని తాను భావించడంలేదని అన్నారు.

పంటల భీమా

కేంద్ర వ్యవసాయశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి పంటభీమా పథకాన్ని ప్రవేశపెట్టే విషయాన్ని పారణ భీమా కార్పొరేషన్ పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం ఈవిషయం పరిశీలనదశలోనే వుందని, తుది నిర్ణయం చేయబడలేదని అన్నారు

అయితే ఈ విషయానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత యిస్తున్నదని అన్నారు.

ఎన్నికల ప్రణాళికకు అనుగుణంగా బడ్జెట్

జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన ప్రాధాన్యతల ప్రాతిపదికగా దేశ ఆర్థిక వ్యవస్థ సంతులనం మళ్ళించటానికి బడ్జెట్‌లో చిత్తశుద్ధితో కూడిన కృషి జరిగిందని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచటానికి మొదటి చర్యగా బడ్జెట్‌లో సమన్వయకార్యక్రమాన్ని ప్రతిపాదించామని అన్నారు.

మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చేసిన విమర్శకు సమాధానం యివ్వలానికి ఆయన అధిక కాలాన్ని వినియోగించారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత

గ్రామీణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత యిస్తూ ప్రణాళిక ప్రాధాన్యతలను పునర్వ్యవస్థీకరించాలని తమ పార్టీ కార్యక్రమం నొక్కి చెబుతున్నదని అన్నారు.

అయితే గ్రామీణ అభివృద్ధికి చెందిన అనేక పథకాలు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించినవై నందున, వాటిపై రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపడం అవసరమని అన్నారు.

అనేక అవరోధాల కారణంగా రు. 267 కోట్ల మేరకే పొదుపు చేయగలిగామని, ఈ మొత్తాన్ని అత్యంత ప్రాధాన్యతల ప్రాతిపదికగా వ్యవసాయం ఇరిగేషన్ గ్రామీణ విద్యుత్ సరఫరా, విద్యుత్ కొత్త నిర్మాణం వంటి రంగాలకు తిరిగి కేటాయించ గలిగామని అన్నారు.

గత సంవత్సరం తన బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి 44 శాతం నిధులు కేటాయించగా ఈ సంవత్సరం జనతా ప్రభుత్వ బడ్జెట్‌లో రు. 30 4 శాతం మాత్రమే కేటాయించటం జరిగిందని శ్రీ మద్రహ్మణ్యం చేసిన విమర్శను ప్రస్తావిస్తూ ఆయన చెప్పిన పోలిక సరైంది కాదని అన్నారు.

హరిజనుల పరిస్థితి మెరుగుకు చర్యలు

అంతకు ముందు పలువురు సభ్యులు చర్చలో పాల్గొంటూ హరిజనులు, యితర వెనుకబడిన వర్గాల పరిస్థితిని మెరుగుపరచటానికి ఇనుమడించిన కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ తరగతుల సంక్షేమ పథకాలను అధికంగా నిధులను కేటాయించాలని కోరారు.

ప్రభుత్వ మిగులు భూములన్నింటిని హరిజనులకు, ఆదివాసులకు కేటాయించాలన్నది ప్రభుత్వ సామాజిక విధానంగా వుండాలని ఒక జనతా సభ్యుడు సూచించాడు.

చెరకు ఉత్పత్తిదార్లకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని జన

విశాలాంధ్ర

1977 జూన్ 25 శనివారం

విశాఖ ఉక్కుఫ్యాక్టరీపై శ్రీ బిజూపట్నాయక్ వ్యాఖ్యా

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవసరాల దృష్ట్యా అత్యంత ప్రాధాన్యంకల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో మందకొడిగా జరుగుతున్న పని ఆందోళన కలిగిస్తున్నది. కాగా ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ బాధ్యులు తరచు చేస్తున్న ప్రకటనలు మరింతగా తెలుగు ప్రజల్లో ఆందోళనకు, సందేహాలకు దారి తీస్తున్నవి. కేంద్రంలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం, ఉక్కు, గనుల మంత్రిత్వశాఖ నిర్వహిస్తున్న శ్రీ బిజూపట్నాయక్ చేసిన కొన్ని ప్రకటనలు, వ్యాఖ్యలు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని వ్యక్తం చేసేవిగా లేవు.

లోక్ సభలో మొన్న ప్రశ్నోత్తరాల సమయంలో దీనికి సంబంధించి ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ పట్నాయక్ చేసిన తాజా ప్రకటన తిరిగి అదే కోవకు చెందినట్లుగా వుంది. విశాఖ, దానితో బాటుగా నిర్మించ తలపెట్టిన యితర ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తి లక్ష్యం ఒక కోటి టన్నులకు పరిమితం చేయనున్నట్లు ఆయన నెల్లడించారు. విశాఖ విజయనగర్ (హోస్పేట) కర్మాగారాల నిర్మాణానికి స్వస్తి చెప్పబోమని, యిందులో రాజకీయాలను జొప్పించబోమని ఒక వైపు చెబుతూనే మరో వైపు అసలు ఈ రెండు కర్మాగారాల ప్రతిపాదనలు రాజకీయాలవల్ల చేసినట్టివేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలోనూ శ్రీ పట్నాయక్ చేసిన యిలాంటి ప్రకటనలపట్ల తెలుగు ప్రజలు నిరసన, ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది.

రాష్ట్రాభివృద్ధికి మనకున్న విస్తారమైన ఖనిజ వనరులను సద్వినియోగం చేసుకొని మన యువజనులకు ఉపాధిఅవకాశాలు కల్పించడానికి పారిశ్రామికీకరణ అవసరమన్న లక్ష్యంతోనే విశాఖ ఉక్కుఫ్యాక్టరీవంటి భారీ పరిశ్రమలకై మహోద్యమాలు గతంలో నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో వెనుకబడివున్న మన రాష్ట్రంలో ఈ విషయమై పెద్ద పురోగతి సాధించనిదే రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంకాని, ఉపాధి అవకాశాల మెరుగుదల లక్ష్యంకాని నెరవేరవు. ఇందుకే కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో అధికాధికంగా పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలని మన ప్రజలు పోరాడుతూ వచ్చారు. కాగా విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో అన్ని అంశాలను సాకల్యంగా పరిశీలించిన మిమ్మట సాంకేతిక, ఆర్థిక సానుకూల కారణాలవల్లనే జరిగిన నిర్ణయాన్ని రాజకీయాల వత్తిడిపై జరిగిందని చెప్పడం కేవలం తప్పుదారి పట్టించే వ్యాఖ్య అనడంలో సందేహం లేదు.

కేంద్ర మంత్రి ప్రకటనలు అలావుండగా అదే పార్టీకి చెందిన సభ్యులొకరు రాష్ట్ర శాసనమండలిలో బడ్జెట్ పై జరిగిన చర్చలో పాల్గొంటూ వ్యక్తంచేసిన అభిప్రాయం అదే ధోరణిలో మనరాష్ట్ర ప్రయోజనాలకు భిన్నమైనదిగా వుంది. కుటీర పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు లేని వైరుధ్యం చూపెట్టి విశాఖ ఉక్కుఫ్యాక్టరీ వంటి భారీ కర్మాగారాలను గురించిన ఆలోచనలు సరిగావని చెప్పడం వాస్తవాలకు విరుద్ధం. కేవలం కుటీర పరిశ్రమలు, గ్రామీణ పరిశ్రమల వల్లనే రాష్ట్రాభివృద్ధికానీ, ఉద్యోగాల కల్పనకానీ సాధ్యమని చెప్పడం సాహసమే అవుతుంది. పైగా భారీ పరిశ్రమలు ఉపాధి అవకాశాల కల్పనకు అధికంగా దోహదం చేస్తాయి కాబట్టే విశాఖ ఉక్కుఫ్యాక్టరీతో సహా కేంద్ర రంగ పరిశ్రమలకై మన ప్రజలు అంతగా పోరాడుతోంది. విశాఖ ఉక్కుఫ్యాక్టరీకై జరిగిన మహోద్యమంలో 32 మంది యువకులు ప్రాణాలు ధారపోసిందీ అందుకే. భారీ పరిశ్రమలకు, వ్యవసాయం యితర అనుబంధ రంగాలకు పోటీపెట్టి సాగుతోన్న ప్రస్తుత వాదోపవాదాల్లో ఈ వాస్తవాలు విస్మరించకూడదు.

శ్రీ చరణ్ సింగ్ వంటి జనతాపార్టీ బాధ్యులు కొందరు భారీ పరిశ్రమలకు వ్యతిరేకంగా పదే పదే వ్యక్తం చేస్తున్న అభిప్రాయాల ప్రభావమే కేంద్ర బడ్జెట్ లో ప్రతిబింబిస్తోంది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయమే తీసుకుంటే ఈ బడ్జెట్లో చేసిన కేటాయింపు కేవలం ఒక కోటి రూపాయలే. నిర్మాణం కొనసాగుతుందనే ప్రకటనలకూ, హామీలకూ, ఈ కేటాయింపులకూ పొంతన లేదు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకై జరిగిన ఉద్యమం యావత్ తెలుగు ప్రజల ఉద్యమం. అలాగే ఇప్పుడు దాని సత్వర నిర్మాణం కొరకు కూడా అదే సమైక్యతతో కృషి చేయవలసి వుంది. ఈ విషయంలో రాజకీయ విభేదాలకు ఆస్కారమే లేదు. దాన్కై రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు అప్రమత్తంగా వుండి సమైక్య కృషి కొనసాగించవలసిన కర్తవ్యాన్ని నొక్కి చెప్పడం అవసరం.

హిందూ మహాసముద్రంపై మాస్కోలో చర్చలు

మాస్కో, జూన్ 24

హిందూ మహా సముద్రంలో నైవిక స్థావరాల పోటీ తగ్గించడంపై అమెరికా సోవియట్ చర్చలు నిన్న మాస్కోలో ప్రారంభమయ్యాయి.

అమెరికా బృందానికి కీలకాయుధ నిపుణులు పాల్వార్కే సోవియట్ బృందానికి హిందూ మహా సముద్ర ప్రాంతానికి ప్రత్యేక నిపుణులు లెవ్‌మెండలిచ్ నాయకత్వం వహించారు. వారాంతంవరకు చర్చలు జరుపుతారు.

ఈ చర్చలు మాస్కోలో జరగడం ఇదే ప్రథమం. గత రెండు చర్చలు వాషింగ్టన్‌లో జరిగాయి.

హిందూ మహా సముద్రాన్ని నిస్సైనిక మండలంగా చేయడంకై చర్చిస్తామని నిన్నటి మొన్న యిక్కడికి వచ్చిన వార్కె అన్నారు.

హామీలకు విరుద్ధమైన 'జనతా' బడ్జెట్

లోక్‌సభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ గోవిందన్ నాయర్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 24 (ఎ. డి. యం కె.)

జనతాప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిన్న లోక్‌సభలో కమ్యూనిస్టునేత నాయకులు శ్రీ యం.యన్. గోవిందన్‌నాయర్ తీవ్రంగా విమర్శించారు.

జనతాపార్టీ గతంలో ఇచ్చిన హామీలకు విన్నంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని, భూసంస్కరణలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయనన్నారు.

రాజ్యసభలోనూ, కొన్ని రాష్ట్ర శాసనసభలలోనూ కాంగ్రెసుపార్టీకి చెందిన సభ్యులు పార్టీ మార్పిడులను ప్రాల్పడినట్లు వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఇది ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఇచ్చిన హామీకి విరుద్ధంగా వుందన్నారు.

మహారాష్ట్రలో శ్రీ యస్. బి. చవాన్ ఇంకా అనేకమంది కాంగ్రెసు వాదులు పార్టీ ఫిరాయింపు జరుపుతున్నారు. శాసనసభలను ఆయారామ్, గయారామ్‌లతో కూడినవిగా మార్చివేయటం సిగ్గుచేటు అని ఆయన చెప్పారు.

పార్టీ ఫిరాయింపులను నిలుపు చేసేందుకు తక్షణ చర్యలను తీసుకోవాలని ఆయన కోరారు.

బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భూ సంస్కరణలకు యెటువంటి కేటాయింపులు చేయకపోవడాన్ని శ్రీ నాయర్ తీవ్రంగా విమర్శిస్తూ, భూ సంస్కరణలను అమలు పరచవిదే గ్రామీణ రంగాన్ని అభివృద్ధి చేయటం సాధ్యంకాదు, జనతా పార్టీ దీనిని తీవ్ర అంశంగా భావిస్తున్నట్లు కనిపించటంలేదన్నారు.

సత్వర గ్రామీణ అభివృద్ధి, దారిద్ర్య నిర్మూలనలను గురించి జనతాపార్టీ మాట్లాడుతున్నప్పటికీ, బడ్జెట్‌లో ఈ దిశలో కేటాయింపులు మాత్రం జరగలేదని చెప్పారు.

జనతాపార్టీ చాలా గొప్పగా చెప్తున్న "గ్రామీణ ఉపాధి" కల్పనలకు బడ్జెట్ కేటాయింపులలో ఏ విధంగా నిర్లక్ష్యం చేయబడింది ఆయన వివరించారు. చేనేత పరిశ్రమ కాదే, గ్రామీణ పరిశ్రమలుకూడా ఇదే విధంగా నిర్లక్ష్యం చేయబడ్డాయన్నారు.

హరిజనులపై జరుగుతున్న దురాగతాలను ప్రత్యేకంగా బీహార్‌లో జరుగుతున్న దురాగతాలను ప్రస్తావిస్తూ పేదలకు ఇతర పీడిత వర్గాలకు రక్షణ కల్పించే చర్యలవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ కాంగ్రెసుపార్టీ మంచి పురోదిని జనతాపార్టీ కన్పగించిందని, దీనితోపాటు 18 కోట్ల టన్నుల ఆహారధాన్యాలనిల్వలను సమకూర్చిపెట్టిందని అన్నారు.

బడ్జెట్ "పెద్ద సరిసరిక్రమల"ను ప్రకటించిన రాయితీలను ఆయన విమర్శించారు.

ఇన్సెంటివ్ సౌకర్యాలను పెంపుచేసేందుకు గంగా, కావేరీలను సంధానం చేసే పథకాన్ని అమలుపరచాలని ఆయన సూచించారు.

శ్రీయుతులు విజయకుమార్ మల్హోత్రా (జ. పా.) వేణుగోపాల్ గౌండర్ (ఎ. డి. యం. కె.) యం. యస్. పాటిల్ (జ. పా.) యల్. ఆర్. మంకర్ (జ. పా.) కంబాలె (జ. పా.) ఆర్. వెంకట్రామన్ (కాం) ఓ. పి. త్యాగి (జ. పా.) నవాబ్‌సింగ్ చౌహాన్ (జ. పా.) పి. యస్. రామలింగం

తన కుటుంబంకోసం గాలిస్తున్న రైల్వే ఉద్యోగి

లక్నో, జూన్ 24

రైల్వే ఉద్యోగి అయిన శ్రీ రాంసింగ్ తన కుటుంబం కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

ఆయన కుటుంబంలో భార్య, నలుగురు పిల్లలు, పెద్దవయస్కులైన తల్లి దండ్రులు, నలుగురు సోదరులు, సోదరీలు వున్నారు.

1974 మే లో జరిగిన రైల్వే సమ్మె సందర్భంగా అరెస్టు చేయబడి మూడు సంవత్సరాల అనంతరం ఆయన విడుదల చేయబడ్డారు. విడుదలైన తర్వాత కుటుంబ సభ్యుల కోసం ఆయన గాలింపు ప్రారంభించినట్లు ఉత్తర రైల్వే మెన్స్ యూనియన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

డూన్వీలద్ద రైల్వే పాయింట్స్‌మన్‌గా పనిచేస్తున్న శ్రీ రాంసింగ్‌ను 1974 మే 4 వ తేదీన సరిహద్దు భద్రతాదళాల సభ్యులు అరెస్టు చేశారు కేంద్రంలో జనతా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 1977 మే 26 న ఆయన విడుదల చేయబడ్డారు. మూడు సంవత్సరాల కాలంలో ఆయనను దేశంలోని వివిధ జైళ్ళలో నిర్బంధంలో వుంచారు.

1974 మే లో శ్రీ రాంసింగు అరెస్టు చేయబడ్డాక సస్పెండ్ రైల్వే కాలనీలో వుంటున్న ఆయన కుటుంబాన్ని బలవంతంగా ఖాళీ చేయించారు.

విడుదలైన అనంతరం శ్రీ రాంసింగు బంధువులు, స్నేహితులు, ఇతరసానుభూతిపరుల గృహాలను తన కుటుంబ సభ్యుల ఆచూకీ కనుగొనేందుకు సందర్శించారు. అయితే ప్రయోజనం లేకపోయింది.

శ్రీ రాంసింగ్ జైలులో వుండగా ఆయన కుటుంబ సభ్యులతో సంబంధాలు పెట్టుకోవటాన్ని అధికారులు అనుమతించలేదు. నిర్బంధంలో వుండగా ఆయనను ఖైదంతంగా మంచు బిళ్ళపై పడుండబెట్టారు. విద్దిష్టంగా పేర్కొనదగిన నేరాలు క్రమపూర్వకాలు చెప్పవలసిందిగా ఖైదంతం చేశారు అని ఆ ప్రకటన తెలిపింది.

ఆయన కుటుంబ సభ్యులు ఆచూకీ తెలుసుకొనటంలో సహాయపడవలసిందిగా అలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రిని అభ్యర్థించింది అని ఆ ప్రకటన తెలిపింది.

పశ్చిమబెంగాల్ మంత్రివర్గ విస్తరణ

కలకత్తా, జూన్ 24

మరో 16 మంది మంత్రులు నేడు ప్రమాణస్వీకారం చేయడంతో పశ్చిమ బెంగాల్‌లోని లెఫ్ట్ ఫ్రంటు మంత్రివర్గం సంఖ్య 21 కి చేరుకున్నది

రాజభవన్‌లో నిన్న ఉదయం గవర్నర్ శ్రీ ఎ. ఎల్. దయాస్ కొత్త మంత్రులచే ప్రమాణస్వీకారం చేయించారు.

నేడు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో 10 మంది మార్క్సిస్టు పార్టీ, ముగ్గురు ఫార్వర్డ్ బ్లాకు యిద్దరు ఆర్. యస్.పి.ఒకరు ఆర్.సి.పి ఐ కి చెందినవారున్నారు.

ప్రమాణస్వీకారోత్సవంలో గత మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్య మంత్రి శ్రీ జ్యోతిబసు ఆయన నలుగురు మంత్రివర్గ సహచరులు ప్రతిపక్ష నాయకులు శ్రీ కాశీకాంత్ మైత్రా ప్రభృతులు పాల్గొన్నారు. రాష్ట్ర జనతాపార్టీ నాయకుడు శ్రీ పి.సి సేన్ హాజరు కాలేదు.

ప్రస్తుతం స్పీకర్‌గావున్న శ్రీ వినయ్ చౌదరి తదుపరి మంత్రివర్గంలో చేరుతారు. అపుడు మంత్రివర్గం సంఖ్య 22కు చేరుకుంటుంది.

జమ్మూ - కాశ్మీర్ శాసనసభ ఎన్నికల వాయిదా సమస్య లేదు

న్యాయశాఖమంత్రి శ్రీ శాంతిభూషణ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24

జమ్మూ-కాశ్మీర్ శాసనసభ ఎన్నికల తేదీల వాయిదా ప్రతిపాదన ఎన్నికల కమిషన్ ఎదుట లేదని మొన్న లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ చెప్పారు.

ఎన్నికల తేదీల వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వంగాని, మరెవరూ కాని ఎన్నికల కమిషన్‌తో సంప్రతించలేదని అన్నారు.

జమ్మూ - కాశ్మీరులో ఎన్నికల ముందు రాజకీయ పరిస్థితి ఎన్నికలు వాయిదా వేసినట్లు వచ్చిన వత్రికాప్రకటనపై పార్లమెంటు తీర్మానానికి సమాధానం యిస్తూ, జూన్ 30, జూలై 2, 3 తేదీలలో నిర్ణయించిన ఎన్నికలను వాయిదా వెయ్యవలసిందిగా ఎన్నికల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం కోరలేదని నిర్ద్వంద్వంగా హామీ యిచ్చారు.

నిర్ణయించిన ప్రకారం ఎన్నికలు జరుగుతాయని, ప్రస్తుత పరిస్థితిని దృష్ట్యా, కమిషన్ ఎన్నికలజరిపే విషయమై నిర్ణయిస్తుందని అన్నారు.

రాష్ట్రంలో ఎన్నికల ముందు పరిస్థితి, ఎన్నికల వాయిదాకై ప్రయత్నాలు జరుగుతున్నట్లు వచ్చిన వార్తలను శ్రీ చిత్తదాసు [పార్వర్డ్ బ్లాకు] ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

జమ్మూ-కాశ్మీరులో తాను యిటీవల జరిపిన పర్యటనల సందర్భంగా తన సహచరుడు హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ ఆ రాష్ట్ర ఎన్నికలను వాయిదా వేస్తూ నిర్ణయించినట్లువచ్చినవార్తలను, శ్రీవసంత్‌సాథే [కాం] ప్రశ్నకు సమాధానంయిస్తూ, ఖండించారు.

అక్కడ జరిగిన పర్యటనలకు, హింసాచర్యలకు పూర్తి బాధ్యతను శ్రీ షేక్ అబ్దుల్లా, ఆయన పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ పైన మోపేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా శ్రీ సాథే వ్యాఖ్యానించారని శ్రీదాసు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వివరిస్తూచేసిన ప్రకటన సందర్భంగా అన్నారు.

న్యాయమంత్రి ఆ విమర్శను తిరస్కరించి, ఆ పరిణామాలపై న్యాయ విచారణకు ఉత్తర్వు చేశామనీ, ఇట్టి ప్రకారం నేరస్తులను శిక్షిస్తామన్నారు.

ఆ లోయలోకి ఏప్రిల్ నెలారంభంలో శ్రీ షేక్ అబ్దుల్లా ప్రవేశించడంతో, ఆయన అనుచరులకు - అనంతనాగ్ కళాశాల విద్యార్థులకు మధ్య ఘర్షణలు జరిగాయని, దానితో అక్కడ అల్లరి ప్రారంభప్రారంభమైందనిశ్రీశాంతిభూషణ్ తన ప్రకటనలో తెలిపారు.

పోలీసులు, నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తలు కళాశాలలో ప్రవేశించి, మహిళా విద్యార్థులను కొట్టినట్లు ఆరోపణలు వచ్చాయని ఆయన తెలిపారు.

షేక్ అబ్దుల్లాఅనుయాయులకు, శ్రీమౌలానా పరూకీ అనుయాయులకు మధ్య కూడా ఘర్షణలు జరిగాయనీ, జనతాపార్టీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ జగన్ మోహినికి చెప్పుతో విరిగిందనీ, అవంతీపూర్‌లో ఇల్లు తగులబెట్టబడిందని మంత్రి చెప్పారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సాధ్యమైన సహాయం అంతా చేసిందనీ, హింసాచర్యలను అణచి వేసేందుకు ఉభయ ప్రభుత్వాలు కృషి చేస్తామనీ చెప్పారు.

న్యాయమంత్రి అసలుపరిణామాలను విన్నంగా చెప్పారని శ్రీసాథే అన్నారు. శ్రీమతి బేగం అబ్దుల్లా ఎన్నికల ప్రచారంలో ఏకపక్ష ప్రకటనలు చేశారని అన్నారు. అవంతిపూర్‌లో నేషనల్ కాన్ఫరెన్సు కార్యకర్తయిల్లు తగలబెటన ఘటనపైన, నారబాద్‌లో నేషనల్ కాన్ఫరెన్సు కార్యకర్త హత్య గురించి హోంమంత్రి ఒక్కమాట కూడా అనలేదని ఆమె ప్రకటించారని చెప్పారు.

పై ప్రకటన దృష్ట్యా, అక్కడ పరిస్థితికి ఏదోఒక్క పార్టీదేహాత్మత అయినట్లు కనబడదని అన్నారు.

రాజ్యసభలో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 24

నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తలు మతతత్వ ప్రచారాన్ని నిలుపు చేసేవరకు జమ్మూ - కాశ్మీర్ శాసనసభ ఎన్నికలను వాయిదావేయవలసిందిగామొన్నరాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ యన్. పి. పాహి విజ్ఞప్తి చేశారు.

నేషనల్ కాన్ఫరెన్స్ కార్యకర్తలు వారి ఎన్నికల ప్రచారంలో మతతత్వ భావాలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు.

మతతత్వ భావాల వ్యాప్తి దేశ భద్రతకు ప్రమాదకరమైన దైనందున ఆ భావాలను వ్యాప్తి చేసే వారిపై చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ప్రచారాన్ని నిలుపు చేయకపోతే ఎన్నికలను వాయిదావేసి రాష్ట్రపతి పాలనను కొనసాగించాలని ఆయన కోరారు.

రాజకీయపార్టీలకు రక్షణమంత్రి విజ్ఞప్తి

శ్రీనగర్, జూన్ 24

జమ్మూకాశ్మీర్‌లో స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి చేశారు. అయితే హింసాయుత చర్యలకు పాల్పడినట్లయితే కేంద్రం తీవ్ర చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

శ్రీనగర్‌లో ఎన్నికల సభలో మాట్లాడుతూ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జనతా ప్రభుత్వం ఏర్పడుతుందన్న విషయంలో తనకు ఎలాంటి సందేహం లేదని అన్నారు.

జనతా నాయకుల విరుద్ధ ప్రకటనలు

కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఆందోళన

న్యూఢిల్లీ, జూన్ 24

జనతాపార్టీ నాయకులు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేయడం వల్ల ఆ పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు తీవ్రఆందోళనను తెలియచేసింది.

పూర్వపు జాగస్వామ్యపార్టీలు విడివిడిగా సమావేశాలు జరపడంవల్ల కూడ అసమ్మతిని తెలియచేస్తూ ఇటువంటి పద్ధతులు బహిరంగా పార్టీ ఆరోగ్యకరమైన పద్ధతులలో అభివృద్ధి చెందేందుకు దోహదం చేయదనే అభిప్రాయాన్ని బోర్డు వ్యక్తం చేసింది.

మొదటి నాలుగు సమావేశమైన బోర్డు ఒరిస్సా, హిమాచల్‌ప్రదేశ్‌లకు సంబంధించి మంత్రివర్గ సభ్యుల జాబితాలను ఆమోదించింది. ఈ జాబితాలను ఆ రాష్ట్రాల లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ నీలమణి రౌతాయ్, శ్రీ పనక్‌కుమార్‌లు సమర్పించారు.

ఈశాన్య రాష్ట్రంలో రాజకీయపరిస్థితిని సమీక్షించిన అనంతరం స్థానిక నాయకులతో చర్చలు జరిపేందుకు పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ మధులిమాయే, శ్రీ నానాజీ దేశ్‌ముఖ్‌లు వెళ్ళాలని బోర్డు కోరింది.

మణిపూర్, త్రిపుర, ఎక్కిం, మిజోరామ్, అండమాన్‌ప్రదేశ్‌లలో సంప్రదింపుల అనంతరం అక్కడ పార్టీశాఖ ఎన్నికలకు చర్యలు తీసుకుంటారు.

పరస్పర విరుద్ధమైన ప్రకటనలను నాయకులు చేయడంవల్ల బోర్డు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసిందని విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. హెగ్డే అన్నారు.

భిన్నాభిప్రాయాలేమైనా వుంటే కార్యవర్గ సమావేశంలో దీనిని చర్చించాలని, పత్రికల ద్వారా అభిప్రాయాలను వ్యక్తంచేసే పద్ధతి పార్టీ అభివృద్ధికి దోహదంకూడా చేయదని ఆయనన్నారు. లెజిస్లేచర్ పార్టీ నాయకుల ఎన్నిక సందర్భంగాను, అంతకుముందు చేసిన ప్రకటనలను ఆయన ప్రస్తావించారు.

పూర్వపు భాగస్వామ్య పార్టీలు విడివిడిగా సమావేశాలు జరపటాన్ని ప్రస్తావిస్తూ అవసరమైతే ఇటువంటి పద్ధతులకు పాల్పడే వారిపై పార్టీ తగిన చర్యలు తీసుకుంటుందన్నారు.

జనతాలో మెజారిటీ కాంగ్రెసు సభ్యుల చేరిక

ఇంఫాల్, జూన్ 24

మణిపూర్‌లో మిగిలిన నలుగురు కాంగ్రెసు శాసనసభ్యులు కూడ పార్టీకి రాజీనామా చేసి జనతాపార్టీలో చేరారు.

రాజీనామా చేసినవారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ దోరేంద్రసింగ్ కూడ వున్నారు. మార్చిలో కేంద్రంలో ప్రభుత్వం మారకముందు కాంగ్రెస్‌పార్టీలో 51 మంది శాసన సభ్యులుండేవారు. వారందరు రాజీనామా చేసి జనతాపార్టీ సభ్యత్వం కొరకు దరఖాస్తు చేయటంతో యీ రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది.

రాజన్ కేసు విచారణ సెషన్స్‌కు నివేదన

కోజికోడ్, జూన్ 24

రాజన్ హత్యకేసులో ఎడుగురు పోలీసు అధికారులపై విచారణను సెషన్స్ కోర్టుకు చీఫ్‌జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ యన్. కనకదాసు నిన్న నివేదించారు.

ఏడుగురు పోలీసు అధికారులలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌నుండి సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయివరకువున్న అధికారులున్నారు. వారిని మేజిస్ట్రేట్‌ముందు హాజరు పరచగా వారికి కస్టడీయం. కై 90 రోజుల పోలీస్ కస్టడీ, తదితర వివరాలను అందజేశారు.

అడిషనల్ సెషన్స్‌జడ్జీ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ముందు యిచ్చే సాక్ష్యం స్టేట్ మెంట్లను కూడా అందచేయాలని డిఫెన్స్ కౌన్సిల్ విజ్ఞప్తిని కోర్టు ఆమోదించింది. రికార్డు చేసిన మేజిస్ట్రేట్ సహాయంతో స్టేట్ మెంట్లను వారం రోజులలో నిందితులకు అందచేయటం జరుగుతుందని ప్రాసిక్యూషన్ న్యాయవాది తెలిపారు.

ఈ పోలీసు అధికారులలో ముగ్గురు ఇండియన్ పోలీసు సర్వీసులకు చెందినవారు వున్నారు. వీరిపై హత్య నేరంతో పాటు వివిధ సెక్షన్‌లక్రింద నేరాలు ఆరోపించడం జరిగింది.

గత పోలీసు అందోళనలో క్రింద నిందితులను కోర్టుకు తీసుకువస్తుండగా అల్లరి చేసిన మూకలను ఉక్కు కిస్తాన్లాలను ధరించిన పోలీసులు చెదరగొట్టారు.

నిందితులలో మొదటి వ్యక్తి పూర్వం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు పుల్‌క్కొడన్ నారాయణన్. తర్వాత నిందితులలో పరసగా ముగ్గురు ఐ.పి.యస్. అధికారు లున్నారు.

నిందితులలో ఒకరు మినహా మిగతా వారంతా ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్నారు.

కేరళలో దౌర్జన్య చర్యలకు స్వస్తి చెప్పాలని మార్క్సిస్టు పార్టీకి విజ్ఞప్తి

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24

రాజన్ కేసును ఉపయోగించుకుని కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ ప్రారంభించిన దౌర్జన్య పూరిత హింసాయుత కార్యక్రమాలను భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కేంద్ర కార్యదర్శివర్గం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

రాష్ట్ర వ్యాపితంగా అల్లరులు సు,అరాజకాన్ని సృష్టించి తద్వారా ఐక్య సంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర జోక్యానికి దోహదంచేసే కుట్రయంలో భాగంగా మార్క్సిస్టుపార్టీ ఈ దౌర్జన్యకు పాల్పడుతున్నదని విమర్శించింది.

రాజన్ కేసు, అటువంటి యితర పనులకు బాధ్యులైనవారు ఎంతటి ఎదవులో వున్నప్పటికీ వారిపైనా ఐక్యసంఘటన ప్రభుత్వం సకాలంలో తీసుకున్న తీవ్రమైన చర్యలను గమనంలోకి తీసుకోవడం అవసరమని కార్యదర్శివర్గం ప్రకటనలో తెలిపింది. ఇది అడుగైన విషయమని పేర్కొన్నది.

ఐక్యసంఘటన ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించనందుకుగా మార్క్సిస్టుపార్టీ పోలీసులను రెచ్చగొడుతున్నదని కార్యదర్శివర్గం తెలిపింది.

కేరళలో మార్క్సిస్టుపార్టీ నాయకులు అత్యంతహానికరమైన, ప్రమాదకరమైన పనులను చేస్తున్నారు. ఇది కేరళప్రజల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీయడమే కాక, దేశ వ్యాపితంగాగల వామపక్ష ప్రజాతంత్రవాదులకు తీవ్రమైన హాని చేకూరుస్తుంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో ఇది అభివృద్ధి విరోధక శక్తులకు స్వార్థపర వర్గాలకు తోడ్పడుతుందని కార్యదర్శివర్గం తెలియజేసింది.

కేరళలో మాము అనుసరిస్తున్న వంటి పరిణామాలు ఎన్నదలయే తీవ్రవ్యవహారాలను గురించి తీవ్రంగా ఆలోచించవలసిందిగా మార్క్సిస్టుపార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేసింది ఇటువంటి పరిణామాలు పదలు కాని ఐక్యసంఘటన పని విధానం ప్రాతిపదికగా, ఓటర్ల తీర్పువల్ల గౌరవం ప్రాతిపదికగా ఐక్యసంఘటన ప్రభుత్వంవల్ల నిర్మాణాత్మక వైఖరిని చేపట్టాలని కోరింది. ఇటువంటి వైఖరి మన దేశంలోని వామపక్ష ప్రజాతంత్రశక్తుల ఐక్యతా ప్రయోజనాలకు ఎనలేని సహాయం చేస్తుందని తెలిపింది.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల పరిణామాలపై సమీక్షిస్తున్నజనంటిఐక్యత తక్షణఅవసరతను మరోసారి నొక్కి చెప్పాయని తెలిపింది.

పేరుకుతగ్గట్టు నిలిచి, గెలిచిన 'విశాలాంధ్ర'

ఒంగోలు సభలో జేజేలు

ఒంగోలు, జూన్ 24

విశాలాంధ్ర సమైక్యతా ఉద్యమంలో మొనగాడుగా నిలిచి గెలిచినవిశాలాంధ్రపత్రిక పేరుకు తగినట్లు గర్వింతతగినపాత్ర వహించిందని ఒంగోలు సభలో అనేకమంది ప్రముఖులు జేజే అర్పించారు.

విశాలాంధ్ర రజతోత్సవం సందర్భంగా పట్టణ కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్‌యూనియన్ ఆధ్వర్యాన స్థానికమల్లయ్యలింగం భవన్‌లో యీనెల 21 న యీ సభ జరిగింది.

పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య యీ రజతోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ విశాలాంధ్ర గ్రామిక జనం వాణిగా, పేదప్రజల అభ్యుదయతిగా నిలబడిందన్నారు.

పట్టణ కమ్యూనిస్టు ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కరవది వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహిస్తూ పత్రిక సైద్ధాంతిక పునాదిలో ఉద్యమాలకు పూపరిగా నిలిచిందని, సమైక్యతా నినాద ప్రతిపత్తి నిలుపుకుందని, దాని పెంపుకు మరింత కృషి చేయా

విశాలాంధ్రకు రజతోత్సవ శుభాకాంక్షలు

విజయవాడ, జూన్ 23

విశాలాంధ్ర రజతోత్సవ సందర్భంలో రాష్ట్రం నలుమూలలనుండి వివిధ రాష్ట్రాల నుండి సందేశాలు అందుతున్నాయి. మరి కొన్ని సందేశాలు దిగువ యిస్తున్నాం.

రాష్ట్ర శాసనసభ స్పీకర్

రాష్ట్ర శాసనసభ స్పీకరు శ్రీ దామోదర రామిరెడ్డి తెలుగు ప్రజలకు మరింకెన్నో సంవత్సరాలు ఇదే విధంగా సేవచేయాలని అన్నారు.

పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టు సమితి

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోపాల్ బెర్డీ తమ సందేశంలో ఆంధ్రప్రదేశ్ లో ఎటువంటి ఉద్యమం వుకోగతికి కష్టజీవుల ప్రయోజనాల కోసం విశాలాంధ్ర పోరాటాలన్నీ తాము గౌరవం చెందుతున్నామనీ, భవిష్యత్తులో మరింత గుర్తుతగ్గ కర్తవ్యాన్ని నిర్వహించాలన్నారు.

తమిళనాడు

తమిళనాడు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మాణిక్యం తమ సందేశంలో 25 సంవత్సరాలు ఒక పార్టీ వ్యక్తిగను నిర్విఘ్నంగా నడుపడం చాలా కష్టంతో కూడుకొన్న విషయమనీ, ఆంధ్రప్రదేశ్ పార్టీ నాయకత్వం, విశాలాంధ్ర విద్యార్థి సమితి సంపాదక కామ్రేడ్సు యిందుకు అభినందనీయులని అన్నారు. రాష్ట్రంలో శ్రామిక ప్రజలకు, ప్రజాతంత్రవాదు లందరికి తమ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

మధ్యప్రదేశ్

మధ్య ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరపున శ్రీ హోమిదాజీ విశాలాంధ్ర పీడిత ప్రజల కోసం సాగించిన పోరాటాలకు జేజేలు తెలిపారు.

లోక్‌సభ డిప్యూటీ స్పీకరు

లోక్‌సభ డిప్యూటీ స్పీకరు విజయవాడ వినోదకవర్గ పార్లమెంటుసభ్యుడు శ్రీ గోడె మురహరి తమ సందేశంలో 25 సంవత్సరాలు గడిచిన విశాలాంధ్ర నేడు రజతోత్సవాలు జరుపుకోవడం ముదావహమనీ, అభివృద్ధికర పత్రికా రచనకు, తెలుగుజాతి ఏకీకరణకు మరిం కెన్నో సంవత్సరాలు విశాలాంధ్ర యిదే విధంగా సేవ చేయాలని అన్నారు.

విద్వాన్ విశ్వం

ఆంధ్రప్రభ సంపాదక వారపత్రిక సంపాదకులు శ్రీ విద్వాన్ విశ్వం విశాలాంధ్ర రజతోత్సవాలు జయప్రదం కావాలని కోరారు.

కె. వి. రఘునాథరెడ్డి

మాజీ కేంద్రమంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి న్యాయవాదివృత్తిలో తమ సందేశం పంపుతూ కారణాంతరాల వలన స్వయంగా హాజరు కాలేకపోయానని, రజతోత్సవం కార్యక్రమం కావాలని తెలిపారు.

శ్రామికుల ఉద్యమాలలో ముందు వీటిన నిలచిన విశాలాంధ్ర

విశాలాంధ్ర రజతోత్సవ సందర్భంగా "న్యూఎరా" విశ్వేశ్వర్ అందరి తరపునా శుభాకాంక్షలు అందిస్తున్నారు.

ఈ పాతికేళ్ళ కాలంలో ప్రజల ప్రయోజనాలను రక్షిస్తూ వారి లక్ష్యం కోసం కృషి చేస్తూ పార్టీకి పోరాడవలసిగా నిలిచింది విశాలాంధ్ర ప్యాక్టరీల్లోనూ పొలాల్లోనూ పనిచేసే శ్రామిక ప్రజల హక్కులకోసం పోరాడింది. భూమి కోసం, కార్మికవర్గ హక్కులకోసం సాగిన పోరాటంలో, వేర్పాటు వాదానికి వ్యతిరేకంగా జరిగిన సమరంలో దాని పాత్ర మహోన్నతం. ఒక్క ముక్కలో చెప్పాలంటే శ్రామిక ప్రజలకోసం సాగిన ప్రజల ఉద్యమాల్లో ముందు వీటిన నిలిచింది విశాలాంధ్ర. ఆంధ్ర ప్రదేశ్ ప్రజల మహత్తర వాణికి మరోసారి అభినందనలు

టూపేస్ గుప్తా
ఎడిటర్
న్యూఎరా

త్రిపుర

త్రిపుర ప్రజల సమైక్యతకు ప్రజాతంత్ర హక్కులకొరకు విశాలాంధ్ర సాగించిన పోరాటాలకు త్రిపుర కమ్యూనిస్టు సమితి పత్రిక "త్రిపురార్ కథ" సంపాదకులు శ్రీ సరోజ్ నందా తమ అభినందనలు తెలిపారు

25 సంవత్సరాల విశాలాంధ్ర పత్రిక వర్ధిత తమందరికి ఎంతో ఉత్తేజకారిణమని అన్నారు.

నవయుగం

కేరళ కమ్యూనిస్టు సమితి వారపత్రిక "నవయుగం" సంపాదకులు శ్రీ అచ్యుత మీనన్ విశాలాంధ్రకు సౌహార్ద సందేశం తెలుపుతూ, వేర్పాటు ఉద్యమాలను ఢీకొని ఓడించడంలో విశాలాంధ్ర విజయం ప్రశంసనీయమని తెలుగు ప్రజల ఐక్య పోరాటాల నుండి ఆవిర్భవించిన విశాలాంధ్ర వర్ధిల్లాలని అన్నారు.

"బ్లిడ్జ్" రాఘవన్

"బ్లిడ్జ్" ఢిల్లీ విలేకరి శ్రీ రాఘవన్ "విశాలాంధ్ర రజతోత్సవాలు" జయప్రదం కావాలని తెలిపారు

శ్రీ రామచంద్రరావు

పోషిస్తు సమాజ నిర్మాణానికి తెలుగు దేశంలో శ్రామిక ప్రజలను సమీకరించడంలో విశాలాంధ్ర తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనీ, చిరకాలం వర్ధిల్లాలని న్యూఢిల్లీ నుండి శ్రీ టి. రామచంద్రరావు తెలిపారు.

శ్రీ పరోకిన్

మద్రాసులోని సోవియట్ సమాచార శాఖాధికారి శ్రీ పరోకిన్ తమ సందేశంలో భారత, సోవియట్ మైత్రి పెంపొంది, తదనంతర ప్రపంచ శాంతి పరిరక్షణ కృషిలో విశాలాంధ్ర నిర్వహించుకున్న స్థానాన్ని అభినందించారు రజతోత్సవాలు జయప్రదం కావాలని కోరారు.

డాక్టర్ మధుసూదనశాస్త్రి

నెల్లూరుజిల్లా నుండి డాక్టరు మధుసూదన శాస్త్రి విశాలాంధ్ర రజతోత్సవాలు జయప్రదం కావాలని ఆశిస్తున్నట్లు సందేశం పంపారు.

"రాజమండ్రి సమాచార్" రాజమండ్రి స్థానిక దినపత్రిక సమాచార్ సంపాదకులు శ్రీ గంధం నీలాకాంతేశ్వరులు విశాలాంధ్రకు శుభాకాంక్షలు తెలిపారు.

జనశక్తి

తమిళనాడు కమ్యూనిస్టు సమితి వారపత్రిక సంపాదకులు శ్రీ పాండియన్ 25 సంవత్సరాలుగా విశాలాంధ్ర ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ తన కర్తవ్య నిర్వహణలో చూపిన ధైర్యోత్సాహాలు తమకు ఉత్తేజం కల్గిస్తున్నాయని అన్నారు.

సోవియట్ సమాచారశాఖ

మద్రాసులోని సోవియట్ సమాచారశాఖలో పని చేస్తున్న శ్రీ సుబ్బయ్య, శ్రీ లక్ష్మణస్వామి, శ్రీ సూర్యమోహన్, శ్రీ జయరామన్ గార్లు రజతోత్సవ సందర్భంలో విశాలాంధ్రకు శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు

ఏపీ నటుడు శ్రీ ఎన్. టి రామారావు మద్రాసు నుండి తమ సందేశం పంపుతూ విశాలాంధ్ర రజతోత్సవాలు శుభప్రదంగా జరగాలని ఆకాంక్షించారు.

తెలుగు రచయితల సభ

అఖిల భారత తెలుగురచయితలసభ కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు శుభాకాంక్షలు తెలుపుతూ విశాలాంధ్ర ప్రచురణాలయంద్వారా తెలుగు సాంస్కృతిక వికాసానికి విశాలాంధ్ర పంష్ట గొప్పసేవ చేసిందని అన్నారు. తెలుగువారి సమైక్యతకు విశాలాంధ్ర ఎనలేని సేవచేసిందన్నారు.

మహారాష్ట్ర

మహారాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భాలేరావు ఒక సందేశం పంపుతూ విశాలాంధ్ర రజతోత్సవాలు జయప్రదంగా జరగాలనీ, ప్రజల ప్రయోజనాలకోసం జరిపే పోరాటంలో మరిన్ని విజయాలు సాధించాలనీ కోరారు.

మహారాష్ట్ర పార్టీ పత్రిక తరపున శ్రీ భాండేకర్ రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సభలు-సమావేశాలు

దివి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం జూన్ 30వ తేదీ సాయంత్రం 3 గంటలకు తల్లపల్లిలో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు "అమర్ భవన్"లో జరుగుతుంది.

* * *

మామునూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం మామునూరులో జూన్ 28వ తేదీ "వీర భవన్"లో జరుగుతుంది.

* * *

గుంటూరు జిల్లా రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశం ఈ నెల 26 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని మల్లయ్యలింగం భవన్‌లో జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా రైతు సమస్యల యూనియన్ 26 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నెల్లూరు టౌన్‌హాలులో ప్రారంభమవుతుంది. శ్రీయుతులు పై వి. కృష్ణారావు, ఆనం భక్తవత్సలరెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, సాంకేతిక విద్యాశాఖ

నోటిఫికేషన్

ఎస్. ఎస్ సి. పరీక్ష ఫలితాలు కొద్దిరోజుల క్రితమే ప్రకటించబడినవి. మార్కులకు సంబంధించిన మెమోలు అభ్యర్థులకు 19/7 జూన్ అందుకు పంపబడతాయని ఆశుకుంటున్నాము. అందువలన 1977-78 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలోనికి మరియు హైదరాబాదు, వరంగల్‌లలోని శ్రీల ఒకేషనల్ ఇన్‌స్టిట్యూట్సు. సికింద్రాబాదులోని డొమెస్టిక్ సైన్స్ ట్రైనింగ్ కాలేజీలోని పోస్టుమెట్రిక్ కోర్సులలోనికి అడ్మిషన్ కొరకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరుతేదీ 11-7-1977 వరకు పొడిగించబడినది.

హైదరాబాదు } డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
హైదరాబాదు } ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

DIPR 600/77

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...

అందుకే

ఫిరెస్ ఎగ్రామిన్

ఫిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం-మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి.

- ఎగ్రామిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారతదేశపు మొట్టమొదట ఫిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రామిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది
- ఎగ్రామిన్ నీటిలో కరుగుతుంది ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు
- ఎగ్రామిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

అంతా వివరాలకు వ్రాసేందుకు:
ఫిరెస్ ఎగ్రో-వెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నం. 9417, బొంబాయి 400 098

Grant.28. TL

డిస్ట్రిబ్యూటర్లు: మహాలక్ష్మి అగ్రోవెట్ ఇండస్ట్రీస్, గుంటూరు-1; సి హెచ్. యగ్నయ్య & సన్స్, సికింద్రాబాదు 500 003, యెదిరె ఆదిశేషయ్య, కర్నూలు కనకపూర్ణ ఫెర్టిలైజర్స్, ఖమ్మం, జి కొండారెడ్డి & కంపెనీ, మహబూబ్‌నగర్; విజయ ఏజన్సీస్, వరంగల్; రామా స్ప్రేయర్స్ విజయవాడ 1; కామధేను అగ్రో సీడ్స్, రాయచోటి; రైతు సీడ్స్ & అగ్రో సర్వీసెస్, మదనపల్లి; రామకృష్ణ ఫెర్టిలైజర్స్ నెల్లూరు; దిలర్లు: సాయిబాబా ఏజన్సీస్, నిజామాబాద్; ఎ. వి. నారాయణరావు & కంపెనీ నిజామాబాద్.

ప్రతినిధులు లేనిచోట్ల దీలర్లు కావలెను.

నాన్‌టీచింగ్ సిబ్బంది సమ్మె, నిరాహారదీక్షలు

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, జూన్ 24

డి. ఎలో విలీనం చేసిన వేతనాలను తమకు కూడా మున్సిపల్ టీచర్ల మాదిరిగా అమలుజరిపాలని కోరుతూ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయేతర సిబ్బందిలో 121 మంది నెల్లూరులో ఈనెల 21వ తేదీనుండి సమ్మె చేస్తున్నారు.

సమ్మెలో ఎస్. ఎస్. ఎల్. సి. ఉన్నతపాఠశాల, సెయింట్ పీటర్సుస్కూలు, సి.ఎం స్కూలు కస్తూరిదేవి బాలికల స్కూలు ఎ బి ఎస్. బాలికలస్కూలు ఎ పి డి పేదసంస్కృత పాఠశాలకు చెందిన ఉపాధ్యేతర సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ జి మదన గోపాల్ కార్యదర్శి శ్రీ డి అంథోని నాయకత్వం వహించారు. జిల్లాలో ఇంకా నాయుడుపేట వెంకటగిరి, కావలి, అల్లూరు, ఇందుకూరుపేట, గూడూరు దాకలికొండ, వాకాడులలో కూడా ఉపాధ్యేతర సిబ్బంది సమ్మె చేస్తున్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు 1.4.61 పెన్షన్ పథకాన్ని, 1.4.77 తేదీకు లైజ్డు పెన్షన్ పథకాలను అమలు జరపాలని కూడా వారు డిమాండ్ చేశారు.

ఎడున్నర రోజుల నుండి 15 రోజులకి పెంచిన ఇంటి అద్దె అలవెన్సును అమలు జరపాలని కోరారు. పై కోర్కెలన్నీ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నందువల్ల సమ్మె అనివార్యమైందని యూనియన్ తెలిపింది. ఈనెల 24 నుండి యూనియన్ ఆఫీసు బేంక్లు రిలే నిరాహారదీక్ష చేయనున్నట్లు యూనియన్ కార్యదర్శి తెలిపారు.

అనకాపల్లిలో

అనకాపల్లి, జూన్ 23

అనకాపల్లి ఎ యం ఎ ఎల్ కాలేజి నాన్ టీచింగ్ సిబ్బంది తాలూకా ఆఫీసువద్ద రిలే నిరాహార దీక్షలు ఈ నెల 22 నుండి ప్రారంభించారు

ఎన్. జి వో లకు అమలు చేసిన తేదీ నుండి టీచర్ లెక్చరర్ పథకాన్ని అమలు చేయాలని, కడుపుభత్యం జీతంలో విలీనం చేయాలని తదితర డిమాండ్ల సాధనకై నాన్ టీచింగ్ సిబ్బంది ఆందోళనను చేస్తున్నారు.

బాపట్లలో

బాపట్ల, జూన్ 23

బాపట్ల ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల ఎ. బి. యం స్కూలు, కాల్వేషన్ ఆర్మీ స్కూలు, ఉపాధ్యాయేతర సిబ్బంది ఈ నెల 22 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు. రిలే నిరాహారదీక్షలు కూడా ప్రారంభించి కొనసాగిస్తున్నారు.

22 వ తేదీన పురవీధులలో సిబ్బంది అంతా పూర్తిగంపు జరిపి బాపట్ల తహశీల్దారుకు వినతి పత్రం సమర్పించారు.

అదేరోజు నుండి తాలూకా ఆఫీసుదగ్గర రిలే నిరాహారదీక్ష చేశారు.

దీక్షలో శ్రీయుతులు ఏ. జయరామిరెడ్డి, (అటెండర్), కేసాని వెంకటేశ్వర్లు (అటెండర్), పాల్గొన్నారు.

23 వ తేదీన పట్టణంలో శ్రీ కె. ఎన్. టి. కాయి ప్రభృతులు నాయకత్వాన సైకిల్ ర్యాలీ జరిపారు.

తమ కోర్కెలను వెంటనే అమలు జరపాలని కోరుతూ వినాదాలు చేస్తూ తహశీల్దారువద్దకు రాయబారం వెళ్ళారు.

23వ తేదీ నిరాహారదీక్షలో శ్రీ కాపేటి ప్రభాకరరావు, (అటెండర్) శ్రీ టి. వి. సత్యనారాయణ (అటెండర్) పాల్గొన్నారు.

నూజివీడు ధర్మ అప్పారావు కాలేజి నాన్-టీచింగ్ సిబ్బంది నిరవధిక సమ్మె

[విశాలాంధ్ర విలేకరి]

నూజివీడు, జూన్ 24

నూజివీడులోని ధర్మ అప్పారావు కాలేజి లోనినాన్-టీచింగ్ సిబ్బంది మొత్తం రెండు యూనియన్‌కు చెందినవారు ఈ నెల 22వ తేదీ 10 గంటల నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని సమ్మెను నివారించేందుకై డి. ఎ. విలీనం చేసినవేతన స్కేళ్ళను 1975 మే 1 నుండి నగదురూపంలో అమలు జరపాలని, త్రిబుల్ బెనిఫిట్ స్కీమ్‌లోని అన్ని అంశాలను పూర్తిగా అమలు జరపాలని వారు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు, జిల్లా పరిషత్ స్థానిక సంస్థల ఉద్యోగులకు, ఎయిడెడ్ కాలేజి ఉపాధ్యాయ సిబ్బందికి 1974 జనవరి 1 నుండి డి. ఎ. కలిపిన వేతనం యిచ్చేందుకు ఆమోదించింది. 1975 మే 1 నుండి పై సిబ్బందికి నగదురూపంలో చెల్లిస్తున్నారు.

ఎయిడెడ్ కాలేజీ, స్కూళ్ళలో పని చేస్తున్న అధ్యాపకేతర సిబ్బందికి పై ఉద్యోగులకు యిచ్చిన సౌకర్యాలు కల్పించుటకు ప్రభుత్వం నిరాకరించినందున, గత్యంతరం లేక ఆంధ్రప్రదేశ్ నాన్‌టీచింగ్ స్టాఫ్, ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది సంఘం యిచ్చిన పిలుపు ననుసరించి యిక్కడి యీ సమ్మె ప్రారంభమైంది.

రాజమండ్రిలో

ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ వెంకటరీ పాఠశాలల ఉపాధ్యాయేతర సిబ్బంది రాష్ట్ర సంఘం ఆదేశానుసారం రాజమండ్రి పట్టణ ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయేతర సిబ్బంది వి. టి. హైస్కూలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. షాదేగరల్స్ హైస్కూల్, నవభారత్ గురుకుల హైస్కూల్, బి. ఇ. యస్ హైస్కూల్, ఎ. పై. ఎస్. కె. యన్. స్కూల్, ఎస్. జి. పి, పి. ఓరియంటల్ హైస్కూలు, యల్. హెచ్. స్కూలు లాంటేట, యల్. హెచ్, ఆల్కాట్‌గార్డెన్స్, ఎల్. హెచ్, స్కూలు దవళేశ్వరం, ఉపాధ్యాయేతర సిబ్బంది 21 తేదీ నుండి తమ జీతాలు తదితర సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కృష్ణాజిల్లా సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ ఎంప్లాయీస్ యూనియన్ స్థాపన

విజయవాడ, జూన్ 24

గతనెల 29 న విజయవాడలో జరిగిన కృష్ణాజిల్లాలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లోని పనివారి సమావేశం ఏకగ్రీవంగా ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది.

కృష్ణాజిల్లాలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్సులో పనిచేయువారందరికీ, కృష్ణాజిల్లా సోషల్ వెల్ఫేర్ హాస్టల్సు ఎంప్లాయీస్ యూనియన్ అను పేరు ఒక సంఘాన్ని స్థాపిస్తూ తీర్మానించడమైనది.

ఆ యూనియన్ కార్యకలాపాలు నిర్వహణకు యీ దిగువవారితో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనడమైనది.

గౌరవ అధ్యక్షులుగా డా॥ టి వి యస్. బలవంతరావు, అధ్యక్షులుగా శ్రీ కోళ్ళభట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీ పిళ్ళ విష్ణువర్ధననాయ, శ్రీ కె రత్నం, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. జాన్, కార్యదర్శులుగా శ్రీ మద్దాలబూషణం, శ్రీమతి పాలి జాన్ కమ్మ, కోశాధికారిగా శ్రీ అక్కుల నాగేశ్వరరావు మరో 20 మంది కార్యకర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ వారు వెనుకబడ్డకులాలు, తరగతుల విద్యార్థుల సహాయం నిమిత్తం ప్రభుత్వ ధనంతో నిర్వహించబడుతున్న వసతి గృహాలలో పనిచేస్తూ వెనుకబడిన తరగతుల, కులాలకు చెందిన పనివారల విషయంలో యింతవరకూ ఎన్ని విజ్ఞప్తులు పంపుకున్నా, ప్రభుత్వం యీ విషయంలో ఎట్టి శ్రద్ధా చూపించక పోవటంయేగాక యీ సమావేశం తన ఆవేదనను వ్యక్తం చేస్తూ యిప్పటికయినా యీ పనివారి సంబంధ్ధ ప్రభుత్వపనివారుగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల కిచ్చే జీతాల స్కేల్సు, జిల్లాపై శెలవులు, తదితర సౌకర్యాలు కలిగించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

నిర్వంద పొదుపు పథకం పేరుతో కార్మికుల, ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలనుండి మినహాయించిన కోట్లాది ధనాన్ని ప్రావిడెంటు ఫండ్ భాగాకు జమీ చేయడం వల్ల యీసమావేశం విరసన తెలుపుతూ ఈ ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండ్ సౌకర్యము లేనందున పి డి యస్. క్రింద మినహాయించిన మొత్తాన్ని వెంటనే వాపసు చేయాలని సమావేశం కోరింది.

పనివారలతో వార్డెన్ యింటికద్ద పనులు చేయించుట మానాలనీ, పనివారలకు పని గంటలు నిర్ణయించాలనీ, శెలవులు మంజూరు చేసి ఇకయోలు చెల్లించాలని వాపస్ పెనాలతు చెన్నులు, బ్యాటరీలైట్స్ సరఫరా చేయాలనీ అందరుఉద్యోగులకు యూనిఫాం యివ్వాలనీ ఉద్యోగ భద్రత గౌరవం కలిగా అమలుపరచాలనీ, ఉద్యోగులందర్నీ భయపరచనీ అక్రమ బదిలీలు నిలిపివేయాలనీ సమావేశం కోరింది.

విజయనగరం, జూన్ 24

విజయనగరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా॥ రంగారావు వ్యాన్‌కు తీసుకొని వెళుతున్న సారాయి కల్తీ జరిగిందనే అనుమానంతో స్వాధీనం చేసుకొని కాంపర్స్ తీసుకొన్నారు

ఎక్సుత్వ కల్లు దుకాణాల నుండి కూడా కల్లు కొంటిన్ తీసి హైదరాబాదులో లేబరేటరీ పరీక్షకై పంపారు

విజయనగరంలో మున్సిపల్ ఆరోగ్యశాఖ వారు ఈవిధంగా తనిఖీ చేయడం ఇదే ఎక్కడం

హైదరాబాద్, జూన్ 24

ఇక్కడి మెడికల్ అండ్ తకి చెందిన వైద్య సిబ్బంది [రాష్ట్ర మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)] ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సమోషను జరిపినందుకు నిరసనగా ప్రతిరోజూ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరుపుతూ ఆందోళన ప్రారంభించింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాల మమ్మర పునర్వ్యవస్థీకరణ

మీరు ఓటరు కాదా ?

ఓటర్ల జాబితాలో అర్హులైన వ్యక్తులపేర్ల నమోదు 1977 జూన్ 1 నుండి జరుగుతున్న విషయం మీకు తెలుసు. నమోదుచేసుకునే వ్యక్తి బహుశా ఇప్పటికే మీ ఇంటికివచ్చి వివరాలు తీసుకొనివుంటారు. ఒకవేళ అలాగు మీ ఇంటికి వచ్చి నమోదు ఫారం ఇచ్చివుండకపోతే దయవుంచి వెంటనే ఈ దిగువ అధికార్లను కలుసుకోండి:

పనిచేసే ప్రాంతంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి లేదా తహసీల్దారు } గ్రామీణ ప్రాంతంలో

హైదరాబాదు - సికింద్రాబాదు జంట నగరాలలో

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు సర్కిల్ కార్యాలయాలలోని అందుకు నియమించిన డిప్యూటీ కమిషనర్ లు
మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు అడిషనల్ కమిషనర్
ఫోన్ : 57796 లేదా 57763 } హైదరాబాదు ఏరియా

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు, సికింద్రాబాదు డివిజన్ అసిస్టెంట్ కమిషనర్
ఫోన్ : నెం, 72012 } సికింద్రాబాదు ఏరియా

నమోదుకు ఆఖరు తేదీ 30-6-1977

కె. బి. లాల్,
చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్.

DIPR 606/77

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. DS/W/BZA/18/77

ఈ క్రింది పనులకు విడివిడిగా సీలువేసిన టెండర్లు, ది. 16-7-77 న 15 00 గంటల వరకు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని వివరము	మరూరు విలువ	ఇయం. డిపాజిట్
84/77	విజయవాడ : 9.15 మీటర్ల ఎత్తున ప్రతిపాదించబడిన అనవసు ఆర్ సి సి ఓవర్ హెడ్ టాంకు 2.25 లక్షల లీటర్ల కెపాసిటి కలిగినది నిర్మాణము	రు. 1,12,000	రు. 2 800
85/77	విజయవాడ : యిప్పుడు పాత క్వార్టర్ల స్థానంలో ప్రతిపాదించబడిన టైపు 1 టైప్ స్టోర్డ్ క్వార్టర్‌లు 48 యూనిట్ల నిర్మాణము	3 76,000	9,400
86/77	విజయవాడ : లోకో కాలనీలో స్టాఫ్ క్వార్టర్లను ప్రతిపాదించబడిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాట్లు చేయుట	24,000	600
87/77	భీమవరం టౌన్ : 12.16 మీటర్ల ఎత్తున ప్రతిపాదించబడిన ఆర్ సి సి హై లెవెల్ టాంకు 2.25 లక్షల లీటర్ల కెపాసిటి కలిగినది నిర్మించుట	1,18,000	2 950
88/77	విజయవోలు : విజయవోలు భీమవరం టౌన్ కెక్షన్ కొరకు 40 ఎం.ఎం. సైజు గట్టి మరియు మన్నికగల స్టోన్ క్రాస్టు సప్లయిచేసి నిల్వఉంచుట మరియు దానినే బిటి / డిపార్టుమెంటల్ వ్యాగన్సు లోనికి లోడు చేయుట	2 40,000	6 000
89/77	కె.ఆర్.పి.నియర్.ఎస్ కెక్షన్ కొరకు 40 ఎం ఎం సైజు గట్టి మరియు మన్నికగల స్టోన్ క్రాస్టును అమ్మునిట్రోల డిపోవద్ద సప్లయిచేసి నిల్వఉంచుట మరియు దానినే బిటి / డిపార్టుమెంటల్ వ్యాగన్సు లోనికి లోడ్ చేయుట [5000] (6 అయిదువేలు మాత్రం)	3 50,000	8 750

పై అరు అయిటంలు విడివిడిగా నిర్ణీత టెండరు పారములకొరకు ఒక్కొక్క టెండరుకు రు 10/- (నష్టయింగా తిసుకొనబడుతుంది) రు. 15/- (పోస్టుద్వారా కావల్సినట్లయితే) చెల్లించిన నగదు రసీదును దాఖలు చేసి డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) దాంచి) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి నుండి టెండరు పారాలు పొందవచ్చును ఈ మొత్తము డివిజనల్ క్యాషియర్ సౌ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ లేక దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైనా చెల్లించి రసీదు పై పేరుతో ఆఫీసుకు పంపి, టెండరు పారములు పొందవచ్చును. టెండరు పారములు కరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు మరియు టెండరు పారములను మార్చుకొనరాదు.

టెండరు పేర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది	14.7.1977
ఇ. యం. డిపాజిట్ డి డి / పి/ఠి జిడ్ ఎకు చెల్లించుటకు ఆఖరు తేది	15 7 1977
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది	16 7 1977 15 00 గంటలకు
టెండర్లు తెరచు తేది సమయం:	16 7 1977 15 30 గంటలకు

డివిజనల్ సూపరింటెండెంట్,
[వర్క్స్],
విజయవాడ.

P U B 121/77-78.

ఆర్థికవ్యవస్థ పునరుజ్జీవనానికి బడ్జెట్ దోహదంచేస్తుందట

రాజ్యసభలో ప్రధాని శ్రీ మొరార్జీ ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 24

అస్తవ్యస్తంగా వున్న ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు, పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు, గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కరించేందుకు వ్యవసాయ ఉత్పత్తికి ప్రోత్సాహం కల్పించేందుకు జనతా ప్రభుత్వ నూతన దృక్పథాన్ని 1977-78 బడ్జెట్ కల్పిస్తుందని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

బడ్జెట్‌పై రాజ్యసభలో జరుగుతున్న చర్చలో నిన్న జోక్యం చేసుకుంటూ "మంచి రోజులు ముందున్నాయనే హామీని యీ రోజు మేము చేస్తున్నది హామీ అవుతుంది" అని అన్నారు. ఆర్థిక పరిస్థితి మెరుగు అవుతుందని, ఉత్పత్తి పెరుగుతుందని, ధరలు తగ్గుతాయని, నిరోధి వనరులపై ఆధారపడడం తగ్గుతుందని ప్రకటించాడు.

కేవలం ధనికులకే ఉపయోగపడే రీతిలో బడ్జెట్ వున్నదనే విమర్శకు సమాధానమిస్తూ ఆరోగ్యకరమైన విమర్శకు తాను వ్యతిరేకం కాదని అయితే బడ్జెట్‌లో పొందుపరచిన మూడవ ఆర్థిక ప్రయోజనం తాను పూర్తిగా అంగీకరిస్తున్నానని తెలిపారు.

10 సంవత్సరాలలో నిరుద్యోగం రూపుమాసి పోతుందని, నిరోధాలపై ఆధారపడకుండా భారత ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

గత 30 సంవత్సరాలలో కొంత పురోగతి జరిగిందని అంగీకరిస్తూ అయితే దారిద్ర్యంతో బాధపడేవారి సంఖ్యకూడా పెరిగిందన్నారు. గాంధేయ పద్ధతిని అనుసరిస్తానని గత 30 సంవత్సరాల కాలంలో ఈ పంథా మంది పైదొంగతనం జరిగిందని చెప్పారు.

అంతకు ముందు చర్చలో పాల్గొంటూ బడ్జెట్‌లో గల వివిధ వైరుధ్యాలను పేర్కొనిందని వుంటుందని జనతాపార్టీ సభ్యులు శ్రీమతి సుమిత్రా కులకర్ణి అన్నారు.

పెట్టుబడి లాభాల మినహాయింపు సమస్య ఎగవేతదారులకు మంచి అవకాశం కల్పిస్తుందని తత్ఫలితంగా ప్రభుత్వ ఆదాయం తగ్గిపోతుందని చెప్పారు.

నారాయణ్‌ల ప్రతిరూపం

కాంగ్రెసు సభ్యులు శ్రీ ఏ. ఎస్. గాడ్గిల్ మాట్లాడుతూ బడ్జెట్ అన్న "నారాయణ్"ల ప్రతిరూపమన్నారు.

జయప్రకాష్ నారాయణ్ సిద్ధాంతం, రాజనారాయణ్ రాజకీయాలు శ్రీ మొరార్జీ నారాయణ్ ఆర్థిక వ్యవహారాలతో కూడా జనతాపార్టీ సిద్ధపడివున్న యీ బడ్జెట్ "నారాయణ్" బడ్జెట్ అని చెప్పారు. బడ్జెట్ సామాన్య మానవులకు వ్యతిరేకంగా ప్రైవేట్ రంగానికి అనుకూలంగా వుందని అభివర్ణించారు.

కేవలం ధనికులకే లాభ పడేటట్లు బడ్జెట్ రూపొందించడం జరిగిందని మరో కాంగ్రెస్ సభ్యులు శ్రీ భోలా పాండ్వా శాస్త్రి అన్నారు.

జనతా ప్రభుత్వం రేట్లు తగ్గించిన తరువాత బడ్జెట్ పద్దును కాంగ్రెస్ సభ్యుడు శ్రీమతి మార్గరేట్ అల్వా పేర్కొన్నారు.

నక్సలైట్లతో సహా రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని ఆర్. కె. మిశ్రా (కాం.) కోరారు.

చరణ్ సింగ్‌పై షేక్ అబ్దుల్లా విమర్శ

శ్రీనగర్, జూన్ 23

శ్రీనగర్‌లో ఇటీవల కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌లు చేసిన ప్రసంగాలు ఆరోపణలు వ్యక్తిగత దండలు. అయితే కల్పనలతో కూడుకుని వున్నాయని షేక్ అబ్దుల్లా నేడు విమర్శించాడు.

ఆస్పత్రి నుండి వ్రాతపూర్వక ప్రకటనను విడుదల చేస్తూ కాశ్మీర్‌లో అనాథ కాశ్మీనేషనల్ కాన్ఫరెన్సు దేదార్యతఅన్న శ్రీ చరణ్ సింగ్ ప్రకటనను తీవ్రంగా ఖండించాడు హోం మంత్రి చేసిన ప్రకటనకో జనతాపార్టీకి ప్రజాస్వామ్యంలో విశ్వాసం లేదనే విధ్వంసకరణకు రావలసిన స్థుందని అబ్దుల్లా పేర్కొన్నాడు. ప్రజల హక్కులు, స్వేచ్ఛలకు తామే రక్షకులమని జనతా నాయకులు చెప్పుకుని గొప్పలు పట్టవని అయనన్నాడు.

కేంద్రంలో అధికారాన్ని స్వీకరిస్తూ జనతాపార్టీ చేసిన హామీలన్నటిని మంత గలిసినట్లు హోం మంత్రి ప్రకటన తెలియ చేస్తుందని షేక్ పేర్కొన్నాడు

ఈ నెల ప్రారంభంలో గుండెపోటుకు గురైన షేక్ అబ్దుల్లా వ్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

కాశ్మీర్ లోయలో అరెస్టులు

రాష్ట్రప్రభుత్వ వివరణ

శ్రీనగర్ జూన్ 23

ఈవారం కాశ్మీర్ లోయలో మీసా కింద 123 మందిని అరెస్టు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం నేడు అంగీకరించింది. ఎన్నికల వాదన సందర్భంగా చెలరేగినహింసాయతపడనలను నిరోధించే ఉద్యమంలో భాగంగా ఈ అరెస్టులు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది

గత 7 వారాలలో 632 మందిని కస్టడీలోకి తీసుకున్నట్లు ఒక ప్రతి నిధి తెలిపిన విషయాన్ని అధికార ప్రతినిధి ప్రకటన ఉటంకించింది. దీనికితోడు ఒకరాజకీయపార్టీ నిర్వహించిన ప్రదర్శనకు వ్యతిరేకత వ్యక్తం చేసినందుకుగాను ఒక పోలీసు కానిస్టేబుల్‌తో సహా ముగ్గురు ప్రభుత్వోద్యోగులను అరెస్టుచేయడం జరిగిందని తెలిపింది.

తక్కిన వ్యతిరేక, సామాజిక వ్యతిరేక శక్తులపై తర్కలను మరింత పటిష్టం చేయడం జరిగింది. కాంతి, భద్రతా యంత్రాంగాన్ని కూడా తగినంతగా బలోపేతం చేయడం జరిగిందని ఆ ప్రకటన పేర్కొంది

26 వ తమిళనాడు మంత్రుల జాబితా

మద్రాసు, జూన్ 23

జూన్ 26 వ తేదీన మంత్రిమండలి జాబితాను గవర్నర్‌కు సమర్పిస్తానని అన్నాడి యం. కె నాయకులు శ్రీ యం జి. రామచంద్రన్ నేడిక్కడ తెలియచేశారు.

కొత్తగా ఎన్నికైన ఎ. డి. యం. కె. పక్షం సమావేశం జూన్ 26 న జరుగుతుందని విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

జ్యాగరాయ నగర్‌లో ప్రస్తుతమున్న తన యిల్లు అధికార నివాస భవన మవుతుందన్నారు.

పంజాబ్‌లో 15మంది మంత్రులు

చండీగఢ్ జూన్ 23

పంజాబ్‌లో అకాలీ - జనతాపార్టీలకు చెందిన 15 మంది మంత్రులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారం చేసినవారిలో 12 మంది క్యాబినెట్ మంత్రులున్నారు. రాజ్ భవన్ వద్ద జరిగిన "జరత" ప్రమాణస్వీకార కార్యక్రమానికి వేలాది ప్రజలు రాష్ట్రం నలుమూలలనుండి వచ్చి హాజరయ్యారు.

అన్నా డి. యం. కె. మెజారిటీ పరిశీలనకు గడువు పొడిగింపు

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ చే

పుదుచ్చేరి, జూన్ 23

పుదుచ్చేరిలో అఖిలభారత అన్నాడి యం. కె లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ యమ్. రామస్వామి తన పార్టీకి చెందిన 15 మంది సభ్యులను తనముందు హాజరుపరచలేనికి గాను లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ వి. టి. జనకర్జీ అనుమతి ఈనెల 28 వరకు వ్యవధి యిచ్చారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ రామస్వామి ని ఆహ్వానించడానికి ముందుగా శ్రీ జనకర్జీ అయనకు పై వ్యవధి విచ్చారు.

మెజారిటీపార్టీ బలాన్ని నిరూపించే నిమిత్తం గవర్నర్ ఎ. ఐ. ఎ. డి యం. కె. శాసనసభ్యులందరినీ నేడు రాజ నివాసానికి ఆహ్వానించారు.

అయితే, శ్రీరామస్వామి మాత్రమే ఉదయం 11 గంటలకు రాజనివాసానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలుసుకొన్నారు. తాను సాయంత్రం తిరిగి కలుసుకుంటానని శ్రీరామస్వామి గవర్నర్‌తో చెప్పారు. సాయంత్రం శ్రీరామస్వామి, రాష్ట్ర కన్వీనర్, శాసన సభ్యుడు శ్రీ డి. రామచంద్రన్‌లు గవర్నర్‌ను కలుసుకున్నారు.

తమ పార్టీ యం. యల్. ఎలు కొందరు పెళ్ళిళ్ళకు హాజరయ్యే నిమిత్తం వ్రస్తుతం యిక్కడలేనని వారు గవర్నర్‌కు తెలిపారు.

కృష్ణ, గోదావరి బేసిన్‌లలో జల విద్యుత్ ప్రాజెక్టులు

శాసనమండలిలో విద్యుత్ మంత్రి వివరణ

హైదరాబాదు, జూన్ 23

కృష్ణా, గోదావరి నదీ మైదానాలలో కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల స్థాపనకు శక్తి వంతంగా వీరు ప్రవహించే స్థానరాశక్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుదుత్పత్తిబోర్డు పరిశీలన కొనసాగిస్తుంది.

కృష్ణానదీ మైదానంలో తుంగభద్ర ఎగువ కాలువ, ఎగువ కృష్ణా, కె. సి. కెనాల్ పురివింతల, నాగార్జునసాగర్ ఎడమకాలువ వద్ద గోదావరి నదిలోయలో ఇందంపల్లి ప్రాణహిత, పోచంపాడు, కుంతల, దిగువ మాచ్‌ఖండ్, సింగూరు జలవిద్యుత్ ప్రాజెక్టులవద్ద పరిశీలనలు కొనసాగింపబడుతున్నాయి. 1976 – 77 వ సంవత్సరం పునర్వ్యవస్థీకరణలోనడిన ఆంధ్రలో రు. 15 లక్షలు, 1977. 78 బడ్జెట్ అంచనాలలో రు 10 లక్షలు పై పథకాల పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం ధనాన్ని కేటాయించింది.

శాసనమండలిలో విద్యుత్ మంత్రి శ్రీ రాజారామ్ నేడు ప్రవేశపెట్టిన విద్యుత్‌బోర్డు వార్షిక ఆర్థిక సమాచార పత్రంలో పై అంశాన్ని వెల్లడించారు.

రాష్ట్రంలోవున్న 27 445 పట్టణాలు, గ్రామాలలో 11 582 పట్టణాలు, గ్రామాలో గత సంవత్సరం మార్చి అఖరుకి విద్యుదీకరణ పథకాలను అమలుజరిపినట్లు, ఇదే కాలంలో రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లు 2 83 లక్షలు విద్యుదీకరణ చేసినట్లు చెప్పారు. 1976 - 77 సంవత్సరంలో ధృవీకరింపబడిన ప్రణాళికా పథకాలింద రు. 1100 లక్షలు, ప్రణాళికేతర విద్యుదీకరణకు సంబంధించి రు. 1367 లక్షలు గ్రామీణ విద్యుదీకరణకు సంబంధించి చేయబడింది.

పై మొత్తాలు కాకుండా రు 300 లక్షలు ధృవీకరింపబడింది 1976 - 77 సంవత్సరంలో ఈ సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలల్లో వ్యవసాయ సర్వీసులకు, 1977.78 సంవత్సరం నిబంధనలకు అనుగుణంగా అడ్వాన్సు రుణాలు విడుదల చెయ్యబడ్డాయి

1976 77 సంవత్సరంలో 1 897 గ్రామాల విద్యుదీకరణకు, 22 వేల వ్యవసాయ సర్వీసులకు కార్యక్రమం రూపొందింది. 1977, 1977.78 సంవత్సరంలో 1 650 గ్రామాల విద్యుదీకరణ 20 వేల వ్యవసాయ సర్వీసుల కార్యక్రమం అమలు జరపబడింది.

1975 76 లో 2,794 యం. కె. డబ్ల్యు హెచ్. విద్యుత్ అమ్మకం జరుగగా, బడ్జెట్ అంచనాలో 3 772 ఎం. కె డబ్ల్యు హెచ్. విద్యుత్ అమ్మకం జరుగుతుందని అంచనా వేయ్య బడింది. ఇప్పుడు ప్రస్తుత సమయంలో 3,256 ఎం. కె డబ్ల్యు. హెచ్ విద్యుత్ మాత్రమే అమ్మకం జరుగుతుందని భావించ బడుతోంది. పరిశీలనలో ప్రాంతాలలో హైదర్ నదిపై తగ్గిన వర్షాలు కురవకపోవడంనే, జలవిద్యుత్ ఉత్పత్తి ఎదానంగా పడిపోయింది.

1976 77 సంవత్సరం బడ్జెట్ అంచనాల్లో మొత్తం జల విద్యుత్ ఉత్పత్తి 1 967 ఎం కె డబ్ల్యు హెచ్ గా అంచనా వేయబడింది. కాని జలవిద్యుత్ ఉత్పత్తి 1 668 ఎం కె డబ్ల్యు హెచ్. మాత్రమే జరిగే పరిస్థితి వుంది 3 526 ఎం. కె. డబ్ల్యు హెచ్ విద్యుత్ అమ్మకం ద్వారా రు. 10 578 లక్షలు ఆదాయం, మరో రు. 1000 లక్షలు మిసిలేనియస్ ఆదాయం లభిస్తుందని భావించడం జరిగింది

1977 78 సంవత్సరంలో 4'638 ఎం కె డబ్ల్యు హెచ్. విద్యుత్ అమ్మకం జరుగుతుందని, దానివల్ల రు 12 754 లక్షలు ఆదాయం లభిస్తుందని, మిసిలేనియస్ ఆదాయం రు. 1,060 లక్షలు లభిస్తుందని భావించడం జరిగింది.

1977.78 లో నాగార్జునసాగర్ జల విద్యుత్ ప్రాజెక్టులో మామూలుగా వర్షాలు కురిస్తే 2 375 ఎం. కె. డబ్ల్యు. హెచ్ జలవిద్యుత్ యీ కాలంలో ఉత్పత్తి కాగలదని అవకాశం తెలియజేశారు.

వ్యవసాయదారుల విద్యుచ్ఛక్తి బిల్లులు

మంత్రి శ్రీ రాజారాం వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూన్ 23

వ్యవసాయదారుల నుండి విద్యుచ్ఛక్తి బిల్లులకు గడువు అఖరిరోజున, మరియూ రుగా వసూలు అంగీకరిస్తామని విద్యుత్ మంత్రి శ్రీ రాజారాం శాసనమండలిలో శ్రీయుతులు పై వి. కృష్ణారావు, వి. యన్. రాజు, చెంగల్‌రెడ్డి తదితరుల ఉప ప్రశ్నలకు జవాబిస్తూ తెలిపారు

అయితే, అకౌంటు హెడ్‌ను మాత్రం మనిఆర్డర్‌లో పేర్కొనాలని మంత్రి చెప్పగా శ్రీ వై. వి. కృష్ణారావు లేచి పోస్టు గ్రాడ్యుయేట్‌లకు కూడా బ్యాంకు డలాలో అకౌంట్ హెడ్ వివరణ తెలియదని, అసలు మనియార్డర్ పారంలో అన్ని కాలాలు వుండవని కోపంతో వ్యాఖ్యానించగా సభలో నవ్వులు పరిఢాయి "ఆ అకౌంట్ హెడ్ ఏమిటో నాకు తెలియదు" అని చైర్మన్ శ్రీనివాస్ అనగానే సభఅంతా నవ్వులతో నిండిపోయింది.

తోటల పెంపకానికై లీజుకు అటవీ భూములు

హైదరాబాదు, జూన్ 23

అడవుల పెంపకానికి రిజర్వు చేసిన భూములలో "తోటలను" పెంచడానికి లీజుకు భూములను చేపట్టగల్వాలన్న శ్రీ పాడుగు వెంకటాచారి, శ్రీ వై. వి. కృష్ణారావుల సూచనను తన్నక వరిశీలిస్తానని అటవీశాఖ మంత్రి శ్రీ అన్సారీ అన్నారు

మచిలీపట్నంవద్ద రాడార్ నిర్మాణంపై వివరణ

మచిలీపట్నం వద్ద రాడార్ నిర్మాణం 1978.79 లో పూర్తి అవుతుందని అందుకు రు. 5 లక్షల నుండి రు 10 లక్షలు ఖర్చు అవుతుందని తనకు సమాచారం అందిందని రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి తెలిపారు,

ఇంజనీరింగ్, వైద్య, ఆరోగ్య శాఖల్లో అఖిల భారత సర్వీసులు

ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య శాఖలలో అఖిల భారత సర్వీసులప్రతిపాదనకు రాష్ట్రం కూడా సమ్మతి తెలిపింది, ఆ మేరకు కేంద్రం నిర్ణయించింది, అయితే యీ సంవత్సరం ఆ నిర్ణయాన్ని రద్దుచేసుకుంటున్నట్లు కేంద్రమే తెలిపింది అల్పసంఖ్యాక శాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు తెలిపారు.

అంధ్రప్రదేశ్‌లో 3¾ కోట్ల మంది నిరక్షరాస్యులు

మంత్రి ప్రకటన

హైదరాబాద్ జూన్ 24

ఆంధ్రప్రదేశ్‌లో 3 49 79 509 మంది నిరక్షరాస్యులున్నారు వీరిలో 1 64 05 565 మంది వయోజన నిరక్షరాస్యులు

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు శ్రీ రామకోటి ప్రశ్నకు పై సమాధానం చెప్పారు.

విజయవాడలో మంచి పబ్లిక్ స్కూల్

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూన్ 22

విజయవాడలో మరో ఇంగ్లీషు మీడియం పబ్లిక్ స్కూలు యీ విద్యా సంవత్సరంతో ప్రారంభమవుతున్నది

సిద్ధార్థ కళాశాల ఆవరణలో ఆ కళాశాల యాజమాన్యం యీ పబ్లిక్ స్కూలును ప్రారంభిస్తున్నది. అకాడమి ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి శ్రీ వై. వి. రావు యీ విషయాన్ని పత్రికా విలేకరులతో గోష్ఠిలో నేడు ప్రకటించారు.

ఈ సంవత్సరం కె జి నుండి మూడవ తరగతి వరకు ప్రారంభిస్తారు. క్రమంగా పదవ తరగతి వరకు అభివృద్ధి చేస్తారు. బాలురకోసం బాలికలకు కూడా ప్రవేశం వుంటుంది.

ఈ పబ్లిక్ స్కూలుపేరు వీరమాతనేని వద్దయ్య సిద్ధార్థ పబ్లిక్‌స్కూలు శ్రీ వద్దయ్య జ మాదులు శ్రీ వరకాల గోపాలరావు, శ్రీ సుబ్బారావు శ్రీ బుర్వయ్య శ్రీవెంకట రత్నంలు వారి కుటుంబ సభ్యులు, వారి వ్యాపార సంస్థలు యీ స్కూలుకు రెండు లక్షల రూపాయలు విరాళమిచ్చినట్లు శ్రీ రావు తెలిపారు. మరొకలక్ష వారు యిస్తారనుకు అశిస్తున్నామన్నారు.

కి జి నుండి పోస్టు గ్రాడ్యుయేట్ వరకు విద్యనేర్పించాలన్న ఎడ్యుకేషన్ సొసైటి లక్ష్యంలో భాగంగా యీ స్కూలును ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

అకాడమీ లక్ష్యానికి అనుగుణంగా త్వరలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభం కానున్నవని అకాడమీ కొలాబరేటర్ శ్రీ ఎం సుబ్బారావు తెలిపారు.

టెక్నికల్ కోర్సులు సాధ్యమయితే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు జరుగుతున్న కృషిని అకాడమి సంయుక్త కార్యదర్శి శ్రీ లోయపాటి అప్పారావు వివరించారు.

అకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ వీరమాదినేని సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి రామారావు శ్రీ తొండవక్షష్ణ శ్రీ విమ్మగడ్డ వెంకటకృష్ణారావు శ్రీ గరపాటి వెంకటేశ్వరరావులు సమావేశానికి హాజరయ్యారు.

రు. 550 లక్షలతో జీడి తోటల అభివృద్ధి పథకం

రాష్ట్ర చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. శ్రీనివాసరావు వివరణ

బాపట్ల, జూన్ 23

రాష్ట్రంలోని అటవీ అభివృద్ధి సంస్థ సుమారు 7600 హెక్టార్ల భూమిలో రు 550 లక్షల ఖర్చుతో జీడి తోటల పెంపకానికి సంకల్పించిన పథకాన్ని తయారుచేసి అమలు పరచేందుకు పథకాన్ని మొదలుపెట్టినట్లు రాష్ట్ర చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. శ్రీనివాసరావు విల్లడించారు.

రాష్ట్ర అటవీశాఖ, వ్యవసాయ శాఖ వేత్తల ఆధ్వర్యాన రాష్ట్రంలో విడిగా మిడి తోటల అభివృద్ధికై ఈనెల 20 21. 22 తేదీలలో యిక్కడి వ్యవసాయ కళాశాల ఆవరణలో నిర్వహించిన సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు

ఈ తోటలు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా తీరప్రాంతాల్లో వేయటం జరుగుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలోను, దేశంలోను జీడిపప్పు వరిశ్రమ, ఆ పరిశ్రమలో పని కార్మికులు నేడు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను వివరించారు. ముడి జీడిపిక్కలు తక్కువగా అభ్యమగుట వలన సంవత్సరంలో చాలా వరకు ఈ పరిశ్రమలు మూత బడటంవల్ల అందులోని కార్మికులు అనేక ఇబ్బందు లెదుర్కొంటున్నారు. అక్షరాలా కార్మికులు నిరుద్యోగులవటమేకాక, జీడి పప్పు ఎగుమతుల వలన అభ్యమగుచున్న రు 21 మారక ద్రవ్యము మనకు లభించడం లేదు. ఈ సమస్యను ఎదుర్కొనుటకై, తీసికొనవలసిన దీర్ఘకాలిక సత్వర చర్యలను గురించి ఆయన వివరించారు.

ఇంకా శ్రీ వి. వి. సుబ్బారావు, శ్రీ సి. సి. కొండారెడ్డి (అడిషనల్ చీఫ్ కన్సర్వేటర్లు) తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న జీడిమామిడి తోటలను మరింత పటిష్టం చేయాలని. కొత్త తోటలను పెంచుటకుగల తగిన భూములను తీసుకోవాలని ఈ సదస్సు తీర్మానించింది.

తల్లి, ఇద్దరు బిడ్డల ఆత్మహత్యకు కారణమైన కటిక దారిద్ర్యం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ జూన్ 23

కటిక దారిద్ర్య కారణంగా విజయవాడ ధాన్యరరావుపేటలో నేడు ఒక తల్లి ఇద్దరు బిడ్డలకు ఎండిన్ యిచ్చి తాను ఆత్మహత్య చేసుకున్నది.

ప్రమాద పరిస్థితిలో వున్న ముగ్గురిని ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్చగా అక్కడ ముగ్గురూ మరణించారు. 26 సంవత్సరాల శ్రీమతి కావల సూర్యమ్మ కటిక దారిద్ర్యంతో బాధపడు తున్నది అనారోగ్యం, పిల్ల భర్త నెలకు రు. 150 మాత్రమే సంపాదించి నడుగుకున్నారు.

శ్రీమతి సూర్యమ్మ నేడు 11 సంవత్సరాల కుమార్తె స్వామ్యాంకు. ఐదు సంవత్సరాల కుమారుడు దుర్గాప్రసాదుకు ఎండిన్ అన్నం యిచ్చి తాను ఎండిన్ త్రాగింది. ముగురూ మరణించారు. పట్టణ సి. యస్ పి. శ్రీ కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో యస్. ఐ. శ్రీ మునీశ్వరి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఆత్మహత్య

రాయనపాడుకు చెందిన 26 సంవత్సరాల శ్రీ తొన్నలగడ్డ వెంకటేశ్వరరావు నేడిక్కడ ఒక లాడ్జిలో ఆత్మహత్య చేసుకుని వుండటాన్ని పోలీసులు కనుగొన్నారు, ఆర్థిక యిబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తున్నది సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె మాస్టర్ యస్ దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా

శ్రీనగర్ జూన్ 23

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సయ్యద్ కడాముద్దీన్ (కాశ్మీర్) ఆ పార్టీకి రాజీనామా చేసి జనతాపార్టీలో చేరారు.

అమ్మకంపన్నుస్థానే ఎక్సైజ్ సుంకం విధింపుపై చర్చలు

న్యూఢిల్లీ జూన్ 23

అమ్మకంపన్నుస్థానే సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని విధించాలనే జనతాపార్టీ విధానాన్ని ఆమోదించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలతో త్వరలో సంప్రదింపులు జరుపుతామని ఆర్థిక మంత్రి శ్రీ హెచ్ యం పటేల్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

సామాన్య బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ లక్ష్యం ఎంతగా వాంఛనీయమైనప్పటికి సమస్య దాలాసంక్లిష్టమైనదనిచెప్పారు ఎందుకంటే అమ్మకం పన్ను రాష్ట్రాలు అధికారం పరిధిలోగల అంశం పైగా రాష్ట్రాలకు దాలా కీలకంగా దానినుండే ఆదాయం లభిస్తున్నది.

అందువల్ల మార్పు కొరకు ఉద్దేశించిన ఏ పథకాన్ని అయినా రాష్ట్రాలతో సంప్రదించి సమీక్షించి రూపొందించాలి. వారికి గతంలో వలె ఆదాయం వచ్చే విధంగానే గాక ఎక్కువగా ఆదాయం వచ్చేటట్లు యీ పథకం వుండాలి.

పన్నుల వసూళ్ళ సామర్థ్యతను పరిరక్షించేందుకు లేక పెంచేందుకు చిత్తశుద్ధి చేసేందుకు శ్రీ పటేల్ విచారించారు చిన్న చేతివృత్తులు ఉత్పత్తిదారులకు సుంకం మినహాయింపును విస్తృతం చేసే అవకాశాన్ని మాత్రం వదిలి పెట్టవలసని హామీ యిచ్చారు.

తీరుపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఆయన విచారించారు.

మెందటి జాబితాలో ఉత్తీర్ణులు ! రెండవ జాబితాలో ఫెయిల్ !!

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ జూన్ 23

ఏడవ తరగతి కామన్ పరీక్షలో హెచ్చుమంది విద్యార్థులు కృతార్థులయినట్లు ప్రకటించిన తొలి ప్రభుత్వ ఆదేశమని పేర్కొంటూ కృతార్థులయిన విద్యార్థులను రెండవ లిస్టులో ఫెయిల్ చేశారు.

లాంగ్వేజిలో మాతృభాషే మార్కులు తగ్గిన వారికి అయిదు మార్కులు మోడరేషన్ యిచ్చారు. మొదటి లిస్టులో గ్రూపులో తప్పిన వారికి కూడ అయిదు మార్కులు కలిపి ఉత్తీర్ణులయినట్లు ప్రకటించిన విద్యార్థులను రెండవ లిస్టులో ఫెయిల్ చేశారు.

విద్యాధికారులు యీ అవకతవకతత్వం విద్యార్థులలో వారి తల్లి తండ్రులలో తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తున్నది.

విద్య నిబంధన 95 (1) ప్రకారం ఏ పద్ధతులో తప్పిన ఐదు మార్కులు మోడరేషన్ యిచ్చి ప్రభుత్వం పెంచిన మొదటిలిస్టు ప్రకారం ప్రకటించిన ఫలితాలను నిర్ధారణ చేయాలని కృష్ణాజిల్లా విద్యార్థి పేరెంట్స్ అధ్యక్షులు శ్రీ కె సుబ్బరాజు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇళ్ళ స్థలాలకు భూమిని సేకరణ

తహసీల్‌దార్ వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

జాడేపల్లిగూడెం, జూన్ 22

జాడేపల్లిగూడెం పట్టణంలోని ఇళ్ళ స్థలాలకు దరఖాస్తులు ఇచ్చినవారిని, వారికి లించి. ఇళ్ళు లేనివారందరికి యిస్తడానికి జాడేపల్లిగూడెం ఎస్ డిపో పిమకగల 45 ఎకరాల భూమిని సేకరించినట్లు తహసీల్‌దార్ శ్రీ మహమ్మద్ మీరా షరీఫ్ తెలియజేశారు 3 మాసాలలో ఈ సమస్యనైనదీనపూర్తి చేసి ఇళ్ళులేని వారందరికి స్థలాలు ఇచ్చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధివర్గానికి ఈ విషయాన్ని తెలియజేశారు.

వచ్చే మాసం నుండి గ్రామాల్లో ఇళ్ళ స్థలాలు ఇంకర్ల సమస్యలైన, అనిశ్చయ్యతంగావున్న అన్ని సమస్యలైన, రెవిన్యూ అధికారులు కొన్ని గ్రామాలు విభజించుకొని పర్యటించి పరిశీలన చేసి సమస్యల పరిష్కారం చేస్తామని ఆర్. డి. ఓ. తెలియ చేశారు.

ఇళ్ళు పొందవారికి కూడ స్థలాలు ఇచ్చిన పట్టాలు అయిన దృష్టికి తీసుకురాగా అటువంటి తప్పక పరిశీలించి ఇళ్లు లేనివారికి ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనేక గ్రామాలలోని సమస్యలు ఆర్. డి. ఓ దృష్టికి ప్రతినిధి వర్గం తీసుకొచ్చింది. తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యాన 100 మంది ప్రదర్శనగా వెళ్ళి తహసీల్‌దారుకి మెమొరాండంను యివ్వ జరిగింది. ఈ ప్రతినిధివర్గంలో జిల్లా వ్యవసాయ కార్మికసంఘకార్యదర్శి పి ఏ, పారది, తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పద్ది శేషయ్య పార్టీ నాయకులు డి నిరాదరాజు, కార్మిక తండ్రరావు లున్నారు. వ్యవసాయకార్మికసంఘ సదస్సు అనంతరం ప్రతినిధి వర్గం తహసీల్దారును కలిసింది.

మధిర సమితిలో ఇల్లెందు సమితిలో ఖరీఫ్ పథకం

ఇల్లెందు, జూన్ 22

అమ్మంగిల్లా ఇల్లెందు పంచాయితీ సమితి 1977 - 78 సంవత్సరానికి యీ క్రింద ఖరీఫ్ పంటల పథకాన్ని నిర్వహించుటకు స్పెషల్ ఆఫీసరు ఆమోదించి అమలు చేస్తున్నారు సమితిలో 20.0 హెక్టార్లకు పరి, 7000 హెక్టార్లలో తొన్న 1000 హెక్టార్లలో పత్తి, 100 హెక్టార్లలో మొక్కజొన్న, అరక దిగుబడి లేక పంకరిజాతి రకాలను వేయాలని నిర్ణయించారు. అందుకు పరిలో 13400 జయ, 12329 తెల్ల హంస, 1444 అరక దిగుబడి పరికాలను తొన్నలో పి.ఎస్. 3041 168, పి ఎస్ హెచ్ 5,6, రకాలను. పత్తిలో 104 బి. టి. రకాన్ని, మొక్కజొన్నలో గంగా 5 పంకర రకాలను ఎన్నుకుచేసి రైతులకు వ్యవసాయ గోదాము ద్వారాను యితర వ్యాపారస్తుల ద్వారాను అందునట్లు ఏర్పాటుచేసి పంపకం చేశారు. ముందుగా సమితి యందలి పరివంచలకు గ్రామాభివృద్ధి అధికారులకు, బోధనోపాధ్యాయులకు రైతు ఆకు సమితి స్థాయిలో తెలుగుట్ల రాకుండా ముందు జాగ్రత్తలు నిర్వహించడమైనది. పరీక్షకు పంపుటకై వారి టూముల నుండి మట్టి సేకరణలోను ఎ. డి ఎ. శ్రీ సి. యర్. సంపింగోపాలు అధ్యక్షతలో శిక్షణను ఏర్పాటు చేశారు.

రైతులకు విత్తనం, ఎరువులు, క్రిమి సంహారక మందులు కొనుగోలు చేసేందుకు, యితర వ్యవసాయాధారులకుగాను సమితి నుండి బి.ఎం.ఎ అప్పుల ద్వారా రు. 5 లక్షలు, సహకార పరపతి సంఘాల ద్వారా రు. 15 లక్షలు గిరిజన సహకార పరపతి స

వ్యవసాయకార్మికులసమస్యలపరిష్కృతికిడిమాండ్‌చేస్తూ రాష్ట్ర శాసనసభకు మెమొరాండం సమర్పణ

హైదరాబాదు, జూన్ 23

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘము రాష్ట్ర వ్యాపితంగా పలు కేంద్రాలలో తమ కనీస కోర్కెల సాధనకు ఈ నెల 17 వ తేదీన ప్రదర్శనలు, ఊరేగింపులు జరిపిన అనంతరం సంఘ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వ తక్షణ దృష్టిని డిమాండ్ చేస్తూ పది అంశాలతో కూడిన ఈ క్రింది మెమొరాండాన్ని సమర్పించింది.

ఈ మెమొరాండంను కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. బి. కృష్ణారావు శాసనసభ స్పీకర్, శాసనమండలి అధ్యక్షులను కలుసుకుని అందచేశారు.

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, ఇతర గ్రామీణ పేదలు తీవ్ర సమస్యలు నేడు ఎదుర్కొంటున్నారు. భూమికోసం, సాంఘిక సమానతకోసం గత కాలంగా ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారు. ఈ పోరాటాల ఫలితంగా అనేక చట్టాలు వచ్చాయి. కాని యింతవరకు యీ సమస్యలు సక్రమంగా పరిష్కారం కాలేదు.

అనేక సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న ఐదు రకాల భూములకు యింతవరకూ పట్టాలు యివ్వలేదు. అనేక సందర్భాలలో సాగుదార్లను భూముల నుండి భూస్వాములు చట్టబద్ధంగా తొలగిస్తున్నారు. భూస్వాముల క్రింద వున్న ఐదు రకాల కౌలుదార్లను వారి నుండి స్వాధీనం చేసుకొని పేదలకు పంచి యివ్వలేదు. చాలాకాలంగా పారెస్టు ఐదు రకాల సాగుచేసుకొని జీవిస్తున్న పేదలను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వెళ్ళగొట్టడమే గాక అనేక సందర్భాల్లో వారిని అరెస్టుచేసి జైళ్ళలో పెట్టడము, తోటలు పెట్టడము మిక్కిలి దారుణమైన విషయం.

చెరువు లోతట్టు భూములలో పైరులు వేసుకొని పేదలు జీవించటానికి అవకాశం కల్పించే ప్రభుత్వ ఆర్డరును రద్దుచేసి వారి పొట్టగొట్టడం మిక్కిలి అన్యాయమైన విషయము. కొత్తగా నిర్మించిన పెద్ద పెద్ద ప్రాజెక్టుల క్రింద, పనికిరాని చెరువుభూములలో అనాదిగా సాగుచేసుకుంటున్న సాగుదార్లను వెళ్ళగొట్టడానికి ప్రభుత్వం నిర్ణయించడం అక్రమమైన విషయం. దేవస్థానము భూములను సాగుచేసే పేద కౌలుదారులకు అట్టి భూములను నామ మాత్రమైన రేటుకు యివ్వకుండా, వాటిని వేలంపేరిట డబ్బు రాబట్టాలన్న ముఖ్యమంత్రి ప్రకటన, ఆ భూములను భూస్వాములకు, ధనిక రైతులకు కట్టబెట్టటానికి తోడ్పడు తుందనటంలో సందేహంలేదు. ఇక భూసంస్కరణల చట్టము అమలు నత్తనడక నడుస్తున్నది. సక్రమంగా అమలు జరగడానికి నిజమైన ప్రజా ప్రతినిధులతో కమిటీలు వేయకుండా కేవలం ప్రభుత్వ యంత్రాంగంపై ఆధారపడి ఈ చట్టాన్ని అమలు జరపాలని అనుచించడము. అదేగాక ఈ చట్టాన్ని నీరుకార్చడానికి తోడ్పడుతుంది. 1976 జులై నాటికి అమలు జరుపుకావస్తున్న చట్టము యింతవరకు అతి గతిలేని పరిస్థితిలో వుంది.

కనీస వేతనాల చట్టం, ప్రభుత్వము నిర్ణయించిన రేటుకూడా రాష్ట్రం మొత్తంలో అనేక ప్రాంతాలలో అమలు జరగడంలేదు. ఈ చట్టాన్ని అమలు జరపడానికి యింతవరకు కావలసిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు.

ఇళ్ళస్థలాల సమస్య యింతవరకు పరిష్కారము కాలేదు. అధికారుల చుట్టూ తేటాయింపుల కోసం, పట్టాల కోసం తిరిగి తిరిగి చేసారిపోతున్నారు. అందాల జెడ్డ మితిమీరిపోయింది. కొన్ని చోట్ల ప్రభుత్వం కేటాయించిన భూములలో యింకా వేసుకున్న సందర్భాలలో భూస్వాములు దౌర్జన్యాలు సాగిస్తున్నారు. గ్రామాలలో భూస్వాములు లాము చెప్పినట్లు ఓటు వేయలేదని దౌర్జన్యాలు సాగిస్తున్నారు. గోదావరిజిల్లా మిదరిగుటి పోటన్నట్లు నిత్యజీవితావసరవస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ కార్మికుల పరిస్థితి కష్టముగా తయారు అవుతున్నది.

1. అన్ని బంజర్లను భూమిలేని పేదలకు పంచాలి. భూస్వాముల ఆక్రమణలో నున్న బంజర్లను వెంటనే విడగొట్టి పేదలకు పంపకం చేయాలి. ఇంతవరకు పట్టా లివ్వని బంజరు భూములను పట్టాదారులకు వెంటనే స్వాధీనం చేయాలి. అనేక రోజులుగా సాగు చేసుకుంటున్న పారెస్టు బంజర్లను విడగొట్టి పేదలకు పట్టాలు యివ్వాలి.

ఇది పరిష్కారమయ్యే లోపల సాగుదార్లు తొలగింపును ఆపాలి. వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి.

అంకభూములు సాగైటేలనున్న వారందరికి, పేదలకు న్యాయంగా పంచాలి.

2. చెరువు లోతట్టు భూములలో పైరు వేసుకోవడానికి అవకాశంకల్పిస్తున్న ప్రభుత్వ ఆర్డరును పునరుద్ధరించాలి.

3. కొత్తగా నిర్మించిన, నిర్మించ బడుతున్న పెద్ద పెద్ద ప్రాజెక్టులక్రింద పనికిరాని చెరువులను రద్దుచేసి భూములేని పేదలకు పంపకం చేయాలి.

4. దేవస్థానం భూములను ఇంతవరకు సాగుచేస్తున్న పేద కౌలుదార్లకు, యితర భూమిలేని పేదలకు నామమాత్రమైనరేటుపై పంపకం చేయాలి.

5. సీలింగు చట్టాన్ని అమలు జరుపుటకు నిజమైన ప్రజా ప్రతినిధులతో చట్టబద్ధమైన కమిటీలను వెంటనే ఏర్పాటుచేసి, చట్టాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అమలు జరపాలి తొమ్మిదవ షెడ్యూలునుండి ఎట్టి పరిస్థితిలోనూ ఈ చట్టాన్ని తొలగించరాదు.

6. ఇండ్లులేని అన్ని కులాల పేదలకు ఇండ్ల స్థలాలను ఉచితంగా యివ్వాలి. వారు యిండ్లు వేసుకోటానికి కొంత మొత్తం ఉచితంగానూ, కొంత రుణంగానూ యిచ్చి సహాయ పడాలి.

7. రుణ విమోచన చట్టాన్ని అమలు జరిపి ప్రత్యామ్నాయ రుణసౌకర్యాన్ని కలిగించాలి.

8. నిత్య జీవితావసర వస్తువులు చౌకగా ప్రభుత్వ పంపిణీ సంస్థల ద్వారా అన్ని గ్రామాలలో పేదలకు సప్లయి చేయాలి.

9. వ్యవసాయకార్మికులకు కనీస వేతన చట్టములో పెట్టిన రేట్లను వెంటనే అమలు జరపాలి. పెరిగిన ధరల దృష్ట్యా ఆయా రేట్లను ఆయా మండలాల వారీగా నిర్ణయించి వ్యవసాయ పరిస్థితులను బట్టి నాలుగు రూపాయలు మొదలు పది రూపాయలవరకు పెంచాలి.

ప్రభుత్వము వెంటనే కనీస వేతన చట్టాన్ని అమలు జరపటానికి ప్రత్యేక యంత్రాంగాన్ని నిర్మించాలి కనీస వేతనాలూకాకు ఒక ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలి.

10. గ్రామాలలో హరిజనులు, గిరిజనులు ఇతర పేద వ్యవసాయ కార్మికులపై భూస్వాములు పాల్గొంటే దౌర్జన్యాలను ఆపాలి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

జూన్ 17 న, శాసనసభ ప్రారంభం రోజున రాష్ట్రంలోని తాలూకా కేంద్రాలలో వ్యవసాయ కార్మికులు ఎదర్శనలు జరిపి ఈ సమస్యలపై తహసీల్దార్లకు అర్జీలు యిచ్చారు.

సమాజంలో అట్టడుగున పడివున్న వ్యవసాయ కార్మికులను నేడు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను పరిష్కరించుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని, చట్టాలను అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

భాషా వివాదంపై లోక్‌సభలో గందరగోళం

ఆరోగ్య మంత్రి వ్యాఖ్యకు ప్రధాని క్షమాపణ

న్యూఢిల్లీ, జూన్ 21

లోక్‌సభలో నేడు భాషా వివాదం కారణాంతరాలకు చేరుకోవటంతో ప్రశ్నోత్తరాల సమయంలో 30 నిమిషాలపాటు సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజనారాయణ చేసిన వ్యాఖ్యకు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ క్షమాపణ చెప్పుకున్న అనంతరం సభలో మామూలు పరిస్థితి ఏర్పడింది.

రికార్డులను పరిశీలించి శ్రీ రాజనారాయణ చేసిన వ్యాఖ్యను తొలగిస్తానని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి యిచ్చినహామీ ప్రదేశాలను సంతృప్తి పరచలేదు. శ్రీ రాజనారాయణను మందలించాలని వారు స్పీకర్‌ను కోరారు.

సభలో ఎదురెదిరి లేకుండా కేకలు, గందరగోళం కొనసాగడంతో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ సభకు వచ్చిన వెంటనే ఆటుపంటి వ్యాఖ్య శ్రీ రాజనారాయణచేసి వుండాల్సింది కాదని అంగీకరించారు.

కాంగ్రెస్ ప్రతిపక్షం చెప్పుకున్నటువంటి వ్యాఖ్యను శ్రీ రాజనారాయణ చేసినచో అది చాలా దురదృష్టకరమైన విషయమనీ, అటువంటి వ్యాఖ్య చేసి వుండాల్సింది కాదని, "ఇందుకు నాకు ఎటువంటి సందేహంలేదు" అని శ్రీ మొరార్జీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ పి. రాజగోపాలయ్యకు అడిగిన ప్రశ్నకు శ్రీ రాజనారాయణ హిందీలో సమాధానం చెప్పడానికి ప్రయత్నించినపుడు ఈ గొడవ ప్రారంభమైంది ప్రశ్నకు మంత్రి హిందీలో సమాధానమిస్తున్నందుకు దక్షిణ రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెసుసభ్యులు, తమిళనాడుకు చెందిన ఆలిండియా అన్నా డి. యం. కె. సభ్యులు విరవనతెలిపారు. ప్రశ్న ఇంగ్లీషులో వున్నది కాబట్టి సమాధానం ఇంగ్లీషులోనే చెప్పాలని వారు పట్టుపట్టారు. దానిపై శ్రీ రాజనారాయణ చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళానికి దారితీశాయి.

పార్టీ అంగీకృత సూత్రాలకు భిన్నంగా వ్యవహరించలేదు

శ్రీ రాజ్‌నారాయణ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 22

ఉత్తరప్రదేశ్‌లో జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికలో పార్టీ అంగీకృత సూత్రాలకు విరుద్ధమయిన ఏ వర్గమూ తాను పాల్పడలేదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ నేడు యిక్కడ చెప్పారు.

నాయకుని ఎన్నికకుముందు శ్రీ రామ్ ధనకు అనుకూలంగా శ్రీ సి. బి. గుప్తా ప్రకటన చేయటాన్ని శ్రీ రాజ్‌నారాయణ్ ఖండించాడు. పార్టీ సీనియర్ నాయకుడు ఆఫీసు బేరర అయిన గుప్తా అలాచేసినందుకు వారసిందే కాదు అని ఆయనన్నాడు.

పార్టీ ఐక్యతకు, సమగ్రతకు శ్రీ గుప్తా విఘాతం కలిగిస్తున్నారని శ్రీ రాజ్‌నారాయణ్ నిందించారు. జనతాపార్టీ లెజిస్లేచర్ల సమావేశంలో తాను ప్రసంగిస్తూకూడా తాను ఏటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదని, తమకు నచ్చిన వారికి ఓటు చేయవలసిందిగా మాత్రమే లెజిస్లేటర్లను కోరానని అన్నాడు.

పోటీ చేయవద్దని శ్రీ రాందన్‌ను తాను కోరానని, అయితే అందుకు ఆయన అంగీకరించలేదని చెప్పాడు.

ఇదిలావుండగా యు.పి, బీహార్ ముఖ్యమంత్రులుగా ఎన్నికైన శ్రీ రామ్‌నరేష్ యాదవ్, శ్రీ కర్పూరీఠాకూర్‌లు శ్రీ రాజ్‌నారాయణ్‌ను కలుసుకున్నారు. హర్యానా ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్‌కూడా శ్రీ రాజ్‌నారాయణ్‌ను కలుసుకున్నారు.

13½ కోట్ల టన్నుల మేరకు కోకింగ్, నాన్‌కోకింగ్ బొగ్గు నిక్షేపాలు

కలకత్తా, జూన్ 22

భారత భూగర్భశాస్త్రవేత్తలు ఇటీవల జరిపిన పరిశోధనలో బీహార్‌లోని బొకారో సమీపంలోనూ, పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ బొగ్గుగనుల ప్రాంతంలోనూ 13 5 కోట్ల టన్నుల మేరకు మీడియం కోకింగ్, సుపీరియర్ నాన్‌కోకింగ్ బొగ్గు లభ్యమవుతుందని కనుగొనబడింది.

బొకారో పశ్చిమ ప్రాంతంలో పారెడ్ బాక్ అనే 3 కిలోమీటర్ల ప్రాంతంలో 3 5 కోట్ల టన్నులు. రాణిగంజ్ బొగ్గు గనుల ప్రాంతంలో 10 కోట్ల టన్నులమేరకు బొగ్గు లభ్యమవుతుందని అంచనా అని భూగర్భ సర్వేశాఖ వర్గాలు తెలిపాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని రామగుండం ప్రాంతంలో 45 కోట్ల టన్నుల మేరకు బొగ్గు నిక్షేపాలు కనుగొన్నట్లు కూడా ఆ వర్గాలు తెలిపాయి.

యు.పి., యం.పి. కొత్త మంత్రివర్గాల ప్రమాణ స్వీకారాలు

లక్నో, జూన్ 23

శ్రీ రామనరేష్ యాదవ్ నాయకత్వాన ఐదుగురు సభ్యులు గల జనతా ప్రభుత్వం నేడు ఉత్తర ప్రదేశ్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

ఇక్కడి రాజభవన్‌లోని దర్బారుహాలులో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ యాదవ్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసిన వారిలో శ్రీ రామ్‌ప్రకాష్ గుప్తా, శ్రీ సత్యప్రకాష్ మాలవ్యా, శ్రీ జరదీప్ సింగ్, శ్రీ రవీంద్ర జోషీ సాహిలు వున్నారు.

మధ్యప్రదేశ్‌లో

మధ్యప్రదేశ్‌లో జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా శ్రీ కైలాసచంద్ర జోషి నేడు ప్రమాణస్వీకారం చేశారు. రాజభవన్‌లో ప్రమాణస్వీకారోత్సవాన్ని గవర్నర్ శ్రీ సత్యనారాయణజిస్వా నిర్వహించారు.

జులైనుండి సిమెంట్ కొరత వుండబోదు

శాసనమండలిలో మంత్రి వెల్లడి

హైదరాబాద్ జూన్ 23

జులై నెలనుండి, రాష్ట్రంలో సిమెంటు కొరత వుండబోదని, అందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని నేడు శాసన మండలిలో ముఖ్యమంత్రి తరపున పశు వైద్యశాఖ శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు హామీ ఇచ్చారు.

శ్రీ యుతులు చంగారెడ్డి, రోశయ్యల సవరణ తీర్మానంపై సమాధానమిస్తూ, ప్రస్తుతానికి సిమెంటు కొరతవున్నట్లుప్యాక్టరులు లేవని మార్చిలో కొరత వున్నట్లు కనుగొన్నామని తెలిపారు.

సిమెంటు ఫ్యాక్టరీలకు విద్యుత్ కోత, అటు ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులకు సిమెంటు అవసరాలు వీటి దృష్ట్యా న్యాయ్యాలకు సిమెంటు సరఫరాలకు ఇబ్బంది ఏర్పడిందన్నారు.

న్యూఢిల్లీ, జూన్ 24

రాజ్యసభలో ఆలిండియా కొండజాతుల మహాసభకు చెందిన సభ్యులు శ్రీ యస్. కె. పిల్లా కాంగ్రెసుపార్టీలో చేరారు.

కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో పై విషయం తెలియచేసింది.

రాష్ట్రపతి ఎన్నికకు జులైలో నోటిఫికేషన్

న్యూఢిల్లీ, జూన్ 23

రాష్ట్రపతి ఎన్నికకు తేదీలనునిర్ణయిస్తూ జులై మొదటి వారంలో ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేస్తుంది.

ఆగస్టు 11 వ తేదీలోగా నూతన రాష్ట్రపతి ఎన్నిక కావలసి వున్నదని ప్రధానఎన్నికల కమిషనర్ శ్రీ ఆర్. యల్. షాకరి సమాచారంలో అన్నారు.

రాష్ట్రపతి పదవికి ఎన్నిక కార్యక్రమం క్రమం నోటిఫికేషన్ జారీచేసిన 14 రోజుల లోపల నామినేషన్లు దాఖలు చేయవచ్చును.

నామినేషన్లు వేయటం పూర్తి అయిన వెంటనే వాటి స్క్రూటినీ జరుగుతుంది. నామినేషన్ల స్క్రూటినీ ముగిసిన రెండు రోజులలోపు ఉపసంహరణకు వచ్చును. అవసరమైతే పోలింగ్ ఉపసంహరణల ఆఖరు తేదీకి 15 రోజుల తర్వాత మాత్రమే జరుగుతుంది.

ఈ తేదీలు ఒకవేళ ప్రభుత్వ సెలవు దినాలు అయిన పక్షంలో ప్రభుత్వ సెలవు దినంగాని, మరుసటిరోజునఎన్నికజరుగుతుంది.

రాష్ట్రపతి ఎన్నికలోమొత్తం ఓట్లవిలువ 10 86 973. ఎంపి పార్లమెంటు సభ్యుని ఓటు విలువ 702 కాగా, శాసన సభ్యుల ఓటు విలువ రాష్ట్రానికి, రాష్ట్రానికి మారుతుంది.

ఈ క్రింది జాబితా వివిధ రాష్ట్రాలలో ఎలక్ట్రోరేటల ఓటు విలువ తెలియచేస్తుంది.

రాష్ట్రం	అసెంబ్లీ సీట్ల సంఖ్య	ప్రతి సభ్యుని ఓటు విలువ	రాష్ట్రం యొక్క మొత్తం ఓట్ల విలువ
ఆంధ్రప్రదేశ్	287	152	43 624
అస్సాం	114	128	14 592
బీహార్	324	174	56 376
గుజరాత్	182	147	26 754
హర్యానా	90	112	10 080
హిమాచల్‌ప్రదేశ్	68	51	3 468
జమ్ము-కాశ్మీర్	76	83	6 308
కర్నాటక	216	136	29 376
కేరళ	140	152	21,280
మధ్యప్రదేశ్	320	130	41,600
మహారాష్ట్ర	270	187	50 490
మణిపూర్	60	18	10 80
మేఘాలయ	60	17	10 20
నాగాలాండ్	60	9	540
ఒరిస్సా	147	149	21 903
పంజాబ్	117	116	13 572
రాజస్థాన్	200	129	25 800
సిక్కిం	32	7	224
తమిళనాడు	234	176	41 184
త్రిపుర	60	26	15 60
ఉత్తరప్రదేశ్	425	208	88 400
పశ్చిమబెంగాల్	294	151	44 394
మొత్తం విలువ			543 625
పార్లమెంటు సభ్యుల ఓట్ల విలువ			543 348
మొత్తం విలువ			10,86 973

కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తపై వర్గీస్టుగూండాలహత్యాయత్నం

పందనం గ్రామంలో కత్తులు, బరిసెలతో దాడి

జమ్మలమడుగు, జూన్ 23

జమ్మలమడుగు తాలూకా పందనం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ కార్యకర్త శ్రీ రెడ్డిబోయిన జనయ్యపై దాదాపు 22 మంది వర్గీస్టుపార్టీ గూండాలు ఏకపక్షంగా బరిసెలు, కత్తులు కర్రలతో దాడిచేసి హత్య చేయాలని ప్రయత్నించారు.

దీనికిముందే కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలే వర్గీస్టులు హత్యకు, యిరువైనే చర్యలకు పాల్పడుతూ ఉండటం వలన ఈ దుర్ఘటనకు కారణం ఏమి అనేది తెలియలేదు. 20 వ తేదీన జరిగిన సంఘటనలో ఈ 22 మంది యీ ఘోరానికి తలపడ్డారు.

తమపై కేసు నడుస్తున్నందున జమ్మలమడుగు కోర్టుకు హాజరై తిరిగి వస్తూండగా తన స్వగ్రామమైన పందనానికి ఒక ప్రయివేటు బస్సులో వెళ్ళిన శ్రీ జనయ్య పై గ్రామంలో బస్సు ఆగగానే కొంతమంది అంతకుముందే గ్రామంలో వారిలో వారి వున్న కొడుమూరి, పందనం, రామనాథపురం గ్రామాలకు చెందిన వర్గీస్టు పార్టీ గూండాలు బరిసెలు కర్రలు కత్తులతో శ్రీ జనయ్యపై ఒక్కసారిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఆయన తలపగిలింది. చెయ్యి విరిగింది. కాళ్ళపై అనేక బరిసె పోట్లు పొడిచారు. వర్గీస్టులు హత్యకు ప్రయత్నం చేశారు.

తగిలాయి. ప్రమాదకర పరిస్థితిలో జమ్మలమడుగు ఆస్పత్రిలో చేర్చారు. అనంతపురం మార్క్సిస్టుపార్టీ గూండాలు దాడిచేసి కొడి నట్లు పోలీసులకు పెద్దన దరఖాస్తులో కొడుమూరుకు చెందిన ఇంటి రామలింగం, ఇంటి చిన్న, ఇంటి పెద్దయ్య, కొడుమూరు వెంకటేశ్వర్లు, తిరుపతి నాగలు, పిట్టల చేలాది, రాఘవులుకి చెందిన మిరేలు పెద్దోడు, కొల్లి కొండయ్య, అంకిరెడ్డి వెంకటరెడ్డి, అంకిరెడ్డి రాఘవరెడ్డి, కొండా జనయ్య, కొండా రామారావు, దాదం సూర్యనారాయణ, సయ్యద్ అలీజాన్, మిట్టపల్లి నాగులు, పాలం రాంరెడ్డి మరికొంత మన్నట్లు తెలిపారు.

అక్కడ వచ్చిన జనులయ్య బినతల్లి రెడ్డి బోయిన సీతమ్మనుకూడా గూండాలు కొట్టారు. ఆమెను చెయ్యి విరిగింది. ఈ ఘటన జరిగిన సమయంలో పోలీసు స్టేషను కూడా వుంది.

శ్రీ జనయ్య కడగట్టై నుండి యీ నెల 18 వ 15 రోజుల పోస్టైన వచ్చాడు వెంటనే ఒక దేవుడు తన్నందున జమ్మలమడుగు హాస్పిటల్ యింటికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది.

మార్క్సిస్టుపార్టీ నాయకులు గాయపడిన శ్రీ జనయ్యను పరామర్శించి, ఈ సంఘటన యిచ్చి యీ హత్యకు ప్రయత్నం చేశారు.

యూసెస్ ఆసోడైజింగ్ కార్మికుల సమ్మె

అనంతపురంలో

అనంతపురం, జూన్ 23

అనంతపురంలోని యూసెస్ ఆసోడైజింగ్ పరిశ్రమలో పనిచేసే కార్మికులు యూనియన్‌ను ఏర్పరచుకున్నందుకుగాను ఆ సంస్థే యాజమాన్యం 11 మంది కార్మికులను పని నుండి తొలగించింది.

నాలుగు రోజుల క్రితం ఈ పరిశ్రమ కార్మికులు ఏర్పరచుకున్నయూనియన్‌కు శ్రీ రవీంద్రనాథ్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యాడు. కార్మికుల ఆందోళనకు పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది.

యూనియన్ అధ్యక్ష పదవి నుండి శ్రీరవీంద్రనాథ్‌ను తొలగించితే, తొలగించిన ఐదుగు కార్మికులను తిరిగి పనులలో చేర్చు పంటామని యాజమాన్యం అంటున్నట్లు తెలుస్తున్నది.

హారేపల్లిలో ఆయుర్వేద ఆసుపత్రి ప్రారంభం

రెవిన్యూమంత్రిచే

హైదరాబాద్, జూన్ 24

మెదక్ జిల్లా పంగారెడ్డి తాలూకా హారేపల్లి గ్రామంలో రు. 26 వేల ఖర్చుతో నిర్మించిన ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిని రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అగ్రో ఇండస్ట్రీస్‌కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎం. నారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

భవనానికి ఆయన పూర్తి వ్యయాన్ని భరించి శ్రీ పి.రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.ఏ. ఆయన సోదరులు, వారి తల్లి శ్రీమతి పిరమ్మ స్మారక చిహ్నంగా కట్టించారు.

జిల్లా గ్రంథాలయసంస్థలో శ్రీ ఎక్బోటే కమిటీ సిఫారసుల అమలుకై విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

కడప, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల చట్టం (1960, అమలులో పని చేస్తున్న తీరును అధ్యయనం చేసి సమీక్షించవలసి, గ్రంథాలయాల వికాసానికి తగు సూచనలు చేయవలసి ప్రభుత్వం 1975లో రిటైర్డు సివిల్ జడ్జి గోపాలరావు ఎక్బోటే అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. అది మన రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, జిల్లా గ్రంథాలయ సంస్థల క్రింది గ్రంథాలయాల పని తీరును అధ్యయనం చేయడమే గాక, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు లాంటి పొరుగు రాష్ట్రాలను కూడా సందర్శించి అచ్చటి గ్రంథాలయాల వ్యవస్థల స్వభావాన్ని పరిశీలించి, దరిమిలా 1977 జనవరిలో పూర్తి నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అందులో గ్రంథాలయ వ్యవస్థలో జరగవలసిన మార్పులను సూచించడమే కాక, గ్రంథాలయ సిబ్బంది సర్వీసు పరిస్థితులను ఏ గ్రంథాలయానికి ఎంతమంది సిబ్బంది అవసరమో, అ చట్టం నమూనాను ప్రతిపాదించారు.

ఈ నివేదిక ప్రచురితం కాలేదు. పైస్థాయిలో జరగనం కాకుండా, నివేదికలోని అంశాలను అమలు పెట్టకుండా వున్న కారణాన, అంతకు ముందటి ప్రభుత్వ స్థాయిలో దీర్ఘకాలంగా నలుగుతున్న సమస్యకు సత్వర పరిష్కారం లభించకుండా పోతున్నది. అవి ఈ క్రింది సమస్యలు:

జిల్లా గ్రంథాలయ సంస్థల్లో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ సర్వీసుకు చెందినవారా స్థానిక సంస్థల సర్వీసుకు చెందినవారా అనునది ప్రభుత్వ పరిశీలనలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగావున్నది. ఈ సమస్యపై ఎక్బోటే కమిటీ, వారిని ప్రభుత్వోద్యోగులుగా ప్రకటించమని సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది.

1975 జూలై నెలలో విద్యాశాఖ ఒక జి. వో. ను విడుదలచేసింది. ఆ జి. వో. లోని ప్రధాన అంశాలు:

ఇంతవరకూ వర్తింపచేయని పెన్షన్, పి. ఎఫ్, గ్రాట్యూటీ సౌకర్యాలు గ్రంథాలయ సంస్థల సిబ్బందికి వర్తింపచేయడం, ప్రభుత్వపరి గ్రంథాలయ సంస్థల సిబ్బంది జీతభత్యములు చెల్లించునట్లూ, అంతకు ముందు గ్రంథాలయ సంస్థలకు గ్రంథాలయ పన్ను వసూలులు సమానంగా గాయించే ప్రభుత్వ సహాయాన్ని ఉపసంహరించేట్లు, గ్రంథాలయ పన్ను రేటును 4 పైసలనుండి 6 పైసలకు పెంచునట్లు, సిబ్బంది జీతభత్యములు అప్పు ప్రభుత్వమే భరిస్తుందని చెప్పినందున, తిరిగి ప్రభుత్వమే ఎత్తివేయునంతవరకు, నూతన గ్రంథాలయాల స్థాపనమీదా, నూతన పోస్టుల మంజూరుమీదా నిషేధం విధించడం జరిగింది.

మరో జి. వో. లో ఇతర ఉద్యోగులకు వర్తింపజేసిన కుటుంబ సంక్షేమపథకాన్ని గ్రంథాలయ సిబ్బందికి కూడా వర్తింపజేసింది ప్రభుత్వం.

పై రెండు జి. వో.లు జారీచేసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా అతరణలో వాటికి (పెన్షన్, పి. యస్, గ్రాట్యుటీ) సంబంధించిన నిబంధనలు జారీచేయలేదు. ఆ కారణాన జి. వో.కు ముందువలె పోయిన వారి మాట అటుంచి జి. వో. తర్వాత పని పోయిన వారికి కూడా నేటివరకూ పెన్షన్ కాని, మరొక ఆర్థిక సహాయంకాని అందగలేదు. కుటుంబ సంక్షేమపథకం క్రింద ఎదివేల రూపాయలు చదివోయిన వారి కుటుంబాలకు అందజేయలేదు. అనేక గ్రంథాలయ సిబ్బంది నుండి నెలనెలా ఆ పథకం క్రింద పట్టుకోవలసిన నది రూపాయలు కూడా జిల్లా గ్రంథాలయ సంస్థలు పట్టుకోవడం లేదు. పెన్షన్ రిపోర్టు ఏమి చెబుతున్నది. గ్రేడు జి. వో. కూడ ఏ లేక నుండి అమలులోకి 1 లైబ్రేరియన్లకు, సెక్షన్ రీడర్లకు వస్తుంది అనేది కూడా వివరంగా చెప్పడం ప్రమోషన్ అవకాశాలు లేవు. వారికేమైన జరగలేదు. చనిపోయిన, లేక రిటైరైన వాళ్ళకు ప్రమోషన్ బానర్ ఏర్పాటు చేయబడిందా?

సంఖ్య మహాపుంటే 40 లేక 50 వుండవచ్చు. పెన్షన్ జి. ఓ. డిపార్టుమెంట్ పుట్టినప్పటి నుండి అమలుపరిస్తే పై చెప్పిన వారి కుటుంబాలకు అంతో యింతో ఆర్థిక సహాయం అందిస్తుంది.

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆఫీసులో నూతన సూపరింటెండెంట్ పోస్టు ప్రతి జిల్లాకు ఒకటి మంజూరు చేయాలని, పని పత్తిడి చాలా ఎక్కువైందని, కొన్ని జిల్లా గ్రంథాలయ సంస్థలు తీర్మానం చేసి డైరెక్టర్ ఆఫ్ లైబ్రరీకు పంపుకున్న ప్రతిపాదనలు ప్రభుత్వ స్థాయిలో అపరిష్కృతంగా నిలిచిపోయింది. ఈ సమస్యపై కాక పోయినా, ఆఫీస్ సిబ్బంది విధానంపైనా లైబ్రరీ సిబ్బంది విధానంపైనా కమిటీ సిఫారసులు వున్నాయని తెలుస్తున్నది.

పై సమస్య అన్నిటికి ప్రభుత్వం - కమిటీ నివేదిక పరిశీలనలో వుండనీ, అది పూర్తయిన తర్వాతనే వాటికి పరిష్కార మన్నట్లుగా చెప్పుతున్నారు.

పై పెద్ద గ్రంథాలయాల స్థాపన(మాతనంగా తెరవడం) ఆగిపోయింది. కొత్త పోస్టుల మంజూరు ఆగిపోయింది. స్వంత భవనాలమీద వృత్తి కోర్టులపై పై తరగతులు దక్కి. వాటికి, ప్రమోషన్ కొరకు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారు ఎందరోవుద్యోగులు.

గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల విస్తరణ ఆగిపోయింది. కారణం మారిన గ్రంథాలయం ప్రారంభించేవరకి కనీసం ఒక అటెండరు పోస్టయినా మంజూరు కావటం పుంటుంది, పోస్టు మంజూరు అదికారం గ్రంథాలయాల డైరెక్టరుకు వున్నప్పటికీ, ప్రభుత్వమే సిబ్బంది జీతభత్యములు అప్పు భరిస్తున

నల్గొండ జిల్లాలో ప్రభుత్వ గ్లాస్ ఫ్యాక్టరీ ఏర్పాటు

శాసనసభలో శ్రీ రామశర్మ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 24

మిర్యాలగూడ తాలూకా ఎర్రిపల్లి, దేవరకొండ తాలూకా కొత్తపల్లి గ్రామాలలో వెలగుగురాతి నిక్షేపాలు పరిగా వున్నందున ఆ ప్రాంతంలో ప్రభుత్వ గ్లాస్ ఫ్యాక్టరీ నెలకొల్పవలసిందిగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రామశర్మ నిన్న శాసన సభలో విజ్ఞప్తి చేశారు.

వార్షిక బడ్జెట్‌పై నేటి సాధారణ చర్చలో పాల్గొంటూ శ్రీ రామశర్మ, ఇటీవల తూర్పు శాఖారి పర్యటలో వెల్లడైనవలగు రాళ్ళ నిక్షేపాల ఆధారంగా గ్లాస్ ఫ్యాక్టరీని, ఆదవల్లెలో సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పవలసిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

ఏటి లక్షల రూపాయల వ్యయంతో "దిండి" ప్రాజెక్టును, మూడు అడుగుల వెడల్పుతో నిర్మించటం ద్వారా మరో 5 వేల ఎకరాలు అదనంగా సాగు అయ్యే అవకాశం కలదని ఆయన చెప్పారు.

కరువుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా అమలు జరగటం లేదన్న విషయం ఆక్కడక్కడ వినవస్తున్నదని ఆయన చెప్పారు.

నిరుద్యోగసమస్య పరిష్కారానికి దోహద పడే పారిశ్రామికీకరణకు అవిశ్రాంతి మొత్తాలను తేలూయించాలని, తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ ఇటీవల ఇక్కడ సమావేశమై ఆయన్ను ఎన్నుకున్నది.

తూర్పు గోదావరిజిల్లా అరసం అధ్యక్షురాలు డాక్టర్ చిరంజీవి కుమారి ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా బాంధవ కార్యకలాపాలను సమీక్షించి ప్రధాన కార్యదర్శి నివేదికను సమావేశం ఆమోదించింది.

వ్యక్తిగత విజ్ఞప్తిపై శ్రీ రాంభద కృష్ణమూర్తిని ప్రధాన కార్యదర్శి పదవి నుండి విముక్తుడ చేసి శ్రీ దాశరథి రంగాచార్యను ప్రధాన కార్యదర్శిగా సమావేశం ఎన్నుకున్నది.

దరల పెరుగుదల, జర్నలిస్టుల డిమాండ్ తదితరాలపై సమావేశం అనేక తీర్మానాలను చేసింది.

జైళ్ళనుండి విప్లవ రచయితల నందరిని విడుదల చేయాలని ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది. విప్లవ రచయితలకు సంబంధించిన కొన్ని పుస్తకాలపై గల నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేసింది.

అరసం ప్రధాన కార్యదర్శిగా దాశరథి రంగాచార్య

హైదరాబాదు, జూన్ 24

ప్రజా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శిగా శ్రీ దాశరథి రంగాచార్య ఎన్నికయ్యారు. అరసం రాష్ట్ర కౌన్సిల్ ఇటీవల ఇక్కడ సమావేశమై ఆయన్ను ఎన్నుకున్నది.

తూర్పు గోదావరిజిల్లా అరసం అధ్యక్షురాలు డాక్టర్ చిరంజీవి కుమారి ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా బాంధవ కార్యకలాపాలను సమీక్షించి ప్రధాన కార్యదర్శి నివేదికను సమావేశం ఆమోదించింది.

వ్యక్తిగత విజ్ఞప్తిపై శ్రీ రాంభద కృష్ణమూర్తిని ప్రధాన కార్యదర్శి పదవి నుండి విముక్తుడ చేసి శ్రీ దాశరథి రంగాచార్యను ప్రధాన కార్యదర్శిగా సమావేశం ఎన్నుకున్నది.

దరల పెరుగుదల, జర్నలిస్టుల డిమాండ్ తదితరాలపై సమావేశం అనేక తీర్మానాలను చేసింది.

జైళ్ళనుండి విప్లవ రచయితల నందరిని విడుదల చేయాలని ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది. విప్లవ రచయితలకు సంబంధించిన కొన్ని పుస్తకాలపై గల నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేసింది.

ప్రాజెక్టులకు విదేశీ రుణాల్లో నాల్గవవంతు మాత్రమే లభ్యం

జాతీయాభివృద్ధిమండలి నిర్ణయాన్ని సవరించాలని శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జూన్ 23

ప్రపంచ బ్యాంకు తదితర విదేశీ సంస్థల నుండి ప్రాజెక్టుల కోసం చేసుకున్న రుణ ఒప్పందాల మొత్తం నుండి నాల్గవ వంతు మాత్రమే ఒప్పందం చేసుకున్న రాష్ట్రానికి అలభ్యమౌతుందని విద్యుత్ మంత్రి శ్రీ లంకా దినకర్ నేటి శాసనసభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో సోవియట్ అరేబియాతో రుణ ఒప్పందాన్ని గురించిన ఉప ప్రశ్నల సందర్భంగా ఆయన శోకం చేసుకుంటూ పై విషయం తెలిపారు.

ఈ మేరకు జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయం వుందని ఆయన అన్నారు. అయితే ప్రపంచబ్యాంకు అప్పులకు మాత్రమే ఈ సూత్రం వర్తించ చేయాలని, సోవియట్ అరేబియా లేదా ఇంకో దేశం ఇచ్చే రుణాలు నూటికినూరుశాతం ఒప్పందం చేసుకున్న రాష్ట్రానికే ఇవ్వాలని తాను కేంద్ర మంత్రి శ్రీ హెచ్. యం. పటేల్‌కు విజ్ఞప్తి చేసినట్లు శ్రీ వై. వి. కృష్ణారావు తదితర సభ్యుల ఉప ప్రశ్నలకు జవాబుగా శ్రీరామశర్మ తెలిపారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన రాష్ట్రం నాల్గవవంతు మాత్రమే పుచ్చుకొని మొత్తం అప్పుకు పూచీపడే స్థితి ఎందుకుండాలని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రభృతులు ప్రశ్నించారు. ఇప్పటి మొత్తం డబ్బు ఇచ్చేటట్లుగా జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయాన్ని సవరించాలని సభ్యులు కోరారు.

ముఖ్యమంత్రి తరపున శ్రీ కృష్ణమూర్తి నాయుడు జవాబిస్తూ, రాష్ట్రంలో స్వయం పరిపాలనలోనే ప్రాజెక్టులు నిర్మించుకోవచ్చని విదేశీ రుణాలకు వెళ్ళాల్సిన పనిలేదని ఆర్థిక శాఖ అధికారులు కూడా చెబుతున్నారని, అయితే కేంద్రానికి విదేశీ మారకం అవసరాదృష్ట్యా ఏదో రాష్ట్రంలోగోలాభదాయకమైన ఒక ప్రాజెక్టు ప్రాతిపదికగా ఈ కావడంతో అది రాష్ట్ర బడ్జెట్‌ను దెబ్బ తీసిందన్నారు.

రాజకీయ నాయకులపై విచారణ సంఘాలు వేయకూడదని ప్రస్తావిస్తూ 1947నుండి నేటి వరకూ దేశంలో పదవుల్లో ఉన్నవారందరిపై విచారణ కమిటీ వేయమంటే, మొరార్జీ, విజయా సత్యనారాయణ, దురజ్ సింగ్‌తో సహా అందరిపై దర్యాప్తుచేయడం మంచిదన్నారు.

రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేస్తున్నదన్నారు.

గత ప్రభుత్వ నాయకులు దయ్యాలుగా వేటాడి వేధించడం ప్రజాస్వామ్య వ్యతిరేక గుత్త పెట్టుబడిదార్ల ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వరంగంలో భారీపరిశ్రమలు విస్తరించకుండా కేంద్రంలో జనతా ప్రభుత్వం విరోధిస్తున్నదని విమర్శించారు.

గోయంకా భవంతిలో జయప్రకాష్ నారాయణ్ మకాం వేయడంలో ఔచిత్యాన్ని శ్రీ వెంకట్రావు ప్రశ్నించారు.

వెనుకబడినవర్గాలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదని శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అన్నారు.

విద్యాశాఖాధికార్లలో అవినీతి, కుల, ప్రాంతీయ, దురభిమానాలు ప్రబలిపోయాయని ఉపాధ్యాయప్రతినిధి శ్రీ రామబ్రహ్మం విమర్శించారు.

దేశవ్యాపితంగా బ్యాంకు ఉద్యోగుల డిమాండ్ల దినం

బొంబాయి, జూన్ 24

"డిమాండ్ల వారం"సందర్భంగా బ్యాంకు ఉద్యోగులు మున్న లోకనివారావనయంలో దేశమంతటా ప్రదర్శనలు జరిపారు.

బ్రేడ్ యూనియన్ హక్కులు, బోనస్ హక్కు పునరుద్ధరించాలనీ, అత్యవసర పరిస్థితి అత్యాచారాలను దిద్దుబాటు చేయాలనీ, సి.డి.యస్. మొత్తాన్ని సగటు రూపంలో తిరిగి ఇవ్వాలనీ, వేతన పునర్వ్యవస్థీకరణ, ఆనదిష్కృత సమస్యలపై సంప్రదింపుల ద్వారా ఒప్పందం జరగాలనీ వాడుడిమాండ్ చేస్తున్నారు.

దేశంలో 2 లక్షల మందికిపైగా ఉద్యోగులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఒక్క మహారాష్ట్రలోనే 50 వేల మంది ప్రదర్శనలు జరిపారు.

తిరుపతిలో

తిరుపతిలోని స్టేట్‌బ్యాంక్ బ్రాంచీల ఉద్యోగులు ఈ దేశవ్యాపిత ఉద్యమంలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు ఆఫీసులో ప్రవేశించేముందు నినాదాలిస్తున్నారు.

మండపేటలో

మండపేట స్టేట్‌బ్యాంక్ సిబ్బంది ఈనెల 20 22 తేదీల్లో నిరాహార సమయాన ప్రదర్శనలు జరిపారు. 27వ తేదీ ఉదయం సమ్మెకు నిర్ణయించారు.

రాజోలులో

20వ తేదీన రాజోలు స్టేట్‌బ్యాంక్ బ్రాంచి సిబ్బంది డిమాండ్ల దినం పాటించారు.

తాడేపల్లిగూడెంలో

బోనస్ ప్రకటించాలని, నిర్బంధ డిపాజిట్ మొత్తాలను వెంటనే చెల్లించాలని తదితర కోర్కెలపై ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా జరుపుతున్న పోరాటంలో భాగంగా ఈనెల 20వ తేదీన తాడేపల్లిగూడెంలో స్టేట్‌బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు. (వి. వి.)

జమ్మిలమడుగు కేంద్రంలో పరీక్షా ఫలితాల ప్రకటనకై విజ్ఞప్తి

శ్రీ ఈశ్వరరెడ్డిచే

హైదరాబాదు, జూన్ 24

జమ్మిలమడుగు కేంద్రంలో పరీక్షలకు హాజరయిన 4 వందల మంది పదవ తరగతి విద్యార్థుల 200 మంది ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించే ఏర్పాట్లు చూడాలని మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి విద్యాశాఖ మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావుకు టెలిగ్రాం పంపారు.

ఫలితాల ప్రకటనలో జరుగుతున్న జాప్యం వలన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, ఈ విధంగా యువతరం భవిష్యత్తును ఆందోళనకర పరిస్థితిలో వుంచడం న్యాయం గాదని, ఈ విషయంలో జోక్యం చేసుకొని ఫలితాలు వెంటనే ప్రకటించేటట్లు చూడాల్సిందిగా ఆ టెలిగ్రాంలో కోరారు.

ఆరోగడ పెళ్ళిరోజు చిత్రాన్ని నిర్మించిన M.S.శ్రీరామ్ అందించిన మరో మంచి చిత్రం!



రేడియో మెకానిజం

ట్రాన్సిస్టర్, బ్యాట్రీ రేడియోల పూర్తి మెకానిజం ఇంటివద్దే నేర్చుకొనుటకు తెలుగు పుస్తకాలు మరియు నోట్సు గలవు పూర్తి వివరములకు వ్రాయండి: సుభాష్ వర్క్స్ రేడియో సర్వీసింగ్ సెంటర్, నల్గొండ జిల్లా ఎ. పి.

దివాళా బడ్జెట్ దెబ్బ

అంతకుముందు కాంగ్రెస్ సభ్యులు శ్రీ పాలడుగు వెంకట్రావు ప్రసంగించారు. కేంద్రం ప్రవేశపెట్టినది దివాళాకోరు బడ్జెట్ అని రాష్ట్ర బడ్జెట్‌ను దెబ్బ తీసిందన్నారు.

రాజ్యసభలో "వినోద సమయం"

కాంగ్రెస్ సభ్యుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 24

రాజ్యసభలోని ప్రశ్నోత్తరాల సమయం "వినోద సమయం"గా వుందని కాంగ్రెస్ సభ్యులు శ్రీ ప్రకాష్ మల్హోత్రా వర్ణించారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజనారాయణ సమాధానాలివ్వడానికి బదులుగా ఉన్యాసాలిస్తున్నారని మరో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. కె. మిశ్రా చేసిన వ్యాఖ్య అనంతరం శ్రీ ప్రకాష్ పై విధంగా అన్నారు.

రాష్ట్రపతి ఇడ్డెబ్‌ను దెబ్బ తీసిందన్నారు

రాజకీయ నాయకులపై విచారణ సంఘాలు వేయకూడదని ప్రస్తావిస్తూ 1947నుండి నేటి వరకూ దేశంలో పదవుల్లో ఉన్నవారందరిపై విచారణ కమిటీ వేయమంటే, మొరార్జీ, విజయా సత్యనారాయణ, దురజ్ సింగ్‌తో సహా అందరిపై దర్యాప్తుచేయడం మంచిదన్నారు.

రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అన్యాయం చేస్తున్నదన్నారు.

గత ప్రభుత్వ నాయకులు దయ్యాలుగా వేటాడి వేధించడం ప్రజాస్వామ్య వ్యతిరేక గుత్త పెట్టుబడిదార్ల ప్రయోజనాలకు అనుగుణంగా, ప్రభుత్వరంగంలో భారీపరిశ్రమలు విస్తరించకుండా కేంద్రంలో జనతా ప్రభుత్వం విరోధిస్తున్నదని విమర్శించారు.

గోయంకా భవంతిలో జయప్రకాష్ నారాయణ్ మకాం వేయడంలో ఔచిత్యాన్ని శ్రీ వెంకట్రావు ప్రశ్నించారు.

వెనుకబడినవర్గాలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తున్నదని శ్రీ ప్రగడ కోటయ్య (కాం) అన్నారు.

విద్యాశాఖాధికార్లలో అవినీతి, కుల, ప్రాంతీయ, దురభిమానాలు ప్రబలిపోయాయని ఉపాధ్యాయప్రతినిధి శ్రీ రామబ్రహ్మం విమర్శించారు.

కృష్ణా, గోదావరి జలాల వినియోగం : కృష్ణమూర్తి నాయుడు వివరణ

హైదరాబాదు, జూన్ 24

కృష్ణానదినుండి 5 కోట్ల ఎకరపుటడుగుల నీరు, గోదావరి నుండి 77 కోట్ల ఎకరపుటడుగుల నీరు సముద్రంలో కలుస్తోందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఏ.వి.వి. రమణారావుచెప్పిన అంశాన్ని మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీకృష్ణమూర్తి నాయుడు అంగీకరించలేదు.

గోదావరి జలాల సంవత్సరానికి మొత్తం 3 వేల పనపుటడుగులు, లేక 6 9 కోట్ల ఎకరపు టడుగుల నీరుమాత్రమే నని, అయితే అందులో 75 శాతం మాత్రం పైనే ఆధారపడవచ్చునని చెప్పారు. ఇందులో గోదావరి ప్రవహించే రాష్ట్రాలకు యింతకు పూర్వమే ఉన్న అవసరాలమేరకు 1200 శతకోటి పనపుటడుగుల ఆపి, ఇది గాక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ పోలవరం క్రింద అదనంగా 100 శతకోటి పనపుటడుగుల నీరు వినియోగించుకోడానికి అనుమతింపబడిందనీ చెప్పారు. నదిలో మిగతా నీటి నంపిణీ విషయమై వివిధ రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదుర్చుకోవలసి వుంది. లేదా గోదావరీ జలాల వివాదంపై నియమించబడిన ట్రిబ్యునల్ తీర్పు యివ్వాలని చెప్పారు.

సంవత్సరానికి లభించే కృష్ణాగోదావరీజలాలు మొత్తం2 060 శతకోటి పనపు టడుగులు లేదా+ 73 కోట్ల ఎకరపు టడుగుల వాటిలో 75 శాతం నీరు మా తమేట్టిగా లభిస్తుంది. మొత్తంగా లభించే నీటిని గోదావరి మైదానములోని మూడు రాష్ట్రాలకు, 560 శతకోటి పనపుటడుగులు, మహారాష్ట్ర, కర్ణాటకకు, 700 శత కోటి పనపు టడుగులు, ఆంధ్రప్రదేశ్‌కు 800 శత కోటి పనపు టడుగులు ట్రిబ్యునల్ చేసేటా పంచబడింది. కృష్ణా, గోదావరి నదుల నుండి సముద్రంలోకి పోయే నీరు ఎంత వుండేది అందరూ వెయ్యడం సాధ్యంకాదు. కృష్ణా జలాల వివాదంపై నియమించబడిన ట్రిబ్యునల్ చేసిన కేటాయింపు మేరకు 16 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు 307 60 శతకోటి పనపు టడుగుల నీటిని వినియోగించుకుంటున్నాయి. వీటిలో హైదరాబాదు, హైదరాబాదు జంట నగరాలకు నీటి సరఫరా నిమిత్తం 3 9 శత కోటి పనపుటడుగులు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 116 26 శతకోటి పనపు టడుగుల నీరు వినియోగించుకోవచ్చును.

ఇప్పటికే నిర్మాణంలోవున్న ఐదు ప్రాజెక్టులు నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర కుడివైపు హైలెవెల్ కాలవ ఒకటి రెండు, దశలు, శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టులకు 354 40 శతకోటి పనపు టడుగుల నీరు పరిశీలనలో వున్న జూరాల ఇరిగేషన్ ప్రాజెక్టుకు 17 84 శతకోటి పనపుటడుగుల నీరు కేటాయింప బడింది.

గోదావరినదిని గురించి మంత్రి వివరిస్తూ, గోదావరి డెల్టాతో సహా విశాఖపట్నం ప్రాజెక్టు, పోలవరంపాడు ప్రాజెక్టు దశవగైరా 26 పథకాలకు 678.74 శతకోటి పనపుటడుగుల నీరు వినియోగించుకొనబడుతున్నాయనీ, నిర్మాణంలోవున్న 11 పథకాలు 41.512 శతకోటి పనపుటడుగుల నీరు వినియోగించుకుంటాయని భావించబడుతోందని చెప్పారు. ఇవికాక 31 పథకాలు పరిశీలనలో వున్నాయి. వీటిలో పోలవంపాడు ప్రాజెక్టు రెండవదశ, పోలవరం బారేజ్ కూడా కలసివున్నాయి. భవిష్యత్తులో లభించబోయే ఇరిగేషన్ సౌకర్యాలు గురించి అందరూ వెయ్యడం యిప్పుడు సాధ్యంకాదు.

ఆ యా ప్రాజెక్టుల క్రింద ఆ యా నీటి వనరులలో వచ్చేటటువంటి, నిర్మించబడబోయే విద్యుత్కేంద్రాలు, బారేజీలు, కాలువలు వగైరా వివరాలు ప్రాజెక్టుల పరిశీలన పూర్తి అయిన తర్వాతనే వాటి అందరూ పాధ్యంకాగలదని అని చెప్పారు.

అమ్మకమునకు

P6 డీజిల్ ఇంజను అమర్చబడిన చవర్లెట్ కారు, మంచి రన్నింగు కండిషన్‌లో వున్నది అమ్మబడును. కావలసినవారు దిగువవారిని సంప్రదించండి.

ఫోను : 75301
" 61858

మేనేజరు,
విశాలాంధ్ర,
విజయవాడ-4.

* తెలుగు సాహిత్యాన్ని సంవద్వంతం చేసిన మక్సీమ్‌గోర్కీ రచనలు
* బాల బాలికలకోసం రంగు రంగుల పుస్తకాల హరివిల్లు

ఉత్తమ సోవియట్ బాలసాహిత్యం

పుస్తక ప్రపంచంలో విహరించండి !
సాహితీ లోకాన్ని సందర్శించండి !!

మక్సీమ్ గోర్కీ రచనలు

అమ్మ	5.00
నా బాల్యం	5.50
నా బాల్యదేవ	5.20
నా విశ్వ విద్యాలయాలు	1-70

పిల్లలకు ప్రత్యేకం

చంద్రుని కూతురూ—సూర్యుని కొడుకు	1.00
కుక్క-దొరా—పిల్లి-దొరా—పిల్లి పొంసానీ	1-00
మంచినడత—రెండు పిల్లికూనలు	1-00
నీళ్ళకు పోయిన ఎలుక	0-60
పిల్ల చేపలు	0.80
పుంజుబాబు	0.75
పాటలుపాడే కోడేలు	1-00
సింహం—చిన్నకుక్క	0.70
పర్క్ స్	0.65
తెల్ల జింక	0.90
వర్షంలో నక్షత్రాలు	2-00
ఏనుగు	1-00
యెర్రగుడ్డ	1.20
ఏదిమంచి—ఎదిచెడు	1.00
ఏడురంగుల పువ్వు	1.20
యూసికీ—ఏడుగురు మిత్రులు	1.50

విజ్ఞాన గ్రంథాలు

నిత్యజీవితంలో భౌతికశాస్త్రం 1వ భాగం	5.00
" " 2 "	6 00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రంబిల్డింగ్స్ : : విజయవాడ-520004

విశాలాంధ్ర బుక్‌హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, అనంతపురం, తిరుపతి, వరంగల్లు.

మార్కెట్ దరలు

విజయవాడ, జూన్ 24

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 23—6—77 నాటి బోర్డు దరలు (క్వింటాళ్లకు పంచి అర్పులు, పన్నులు మినహా)

ధాన్యం

	మహారి.	అక్కుమిక్కు
విజయవాడ	108.00	88 00

బియ్యం

విజయవాడ	185 00	156.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	250 00	273 00
రాజమండ్రి	—	—
గుంటూరు	250 00	280.00
	పెసలు	శనగలు
విజయవాడ	208.00	175.00
రాజమండ్రి	—	—
గుంటూరు	210 00	165 00

వేరుశనగ

	పప్పు	కాయ
విజయవాడ	—	950 00
నంద్యాల	420.00	895.00

ధనియాలు

విజయవాడ	675.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
కడప	575.00	502.00
కడప	531 00	480.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	760.00	650.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	420.00	320.00

కొబ్బరికాయలు

	(1000) కొత్తవి	పాతవి
విజయవాడ	700 00	800 00
పాలకొల్లు	650.00	750.00

బంగారం-వెండి

	10 గ్రాముల
బంగారం స్టాండర్డు	5 6.00
వెండి ప్యూరిటీ (కిలో)	1135 00

రేడియో

ఆదివారం, జూన్ 26
శక 1899 ,, ఆషాఢ 5

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం: 6.55 చిత్రాలు జిల్లా సమాచార లేఖ: 7.15 జానపద గేయాలు: 7.45 చిత్రసీమ: 8 30 మాలతి చర్మశాలరావు గానం: 9.45 చిత్రసీమ 10 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ: 12.00 డి. రామచారి గానం: 1-00 చిత్రసీమ: 3 00 గోపాలుడు ఒక పొయడు నాటకం: 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 డి. రామచారి గానం: 8 00 ఈమానవు పాట కనకవల్లి నాగేందర్ 8 05 మీరు కోరిన పాటలు 9.30 కరెంట్ ఎఫైర్స్ 10 00హరికథ: 11.00 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం: 6.55 జిల్లా సమాచార లేఖ: 7-15 జానపద గేయాలు: 7.30 చెరకులు: 7 45 చిత్రతరంగిణి 9 10 సిక్కిల్ నీలి, కుంజమణి వేణువు: 10-10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11-45 చిత్ర తరంగిణి: 2.10 తల్లవల్లి కృష్ణమూర్తి గానం: 3.00 గోపాయుడు ఒక పొయడు నాటకం: రచన: అదివిష్ణు: 4 00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 15 బుర్రకథ/భజనావళి: 6.45 ఇరువై ఏళ్ళనాటి మాట 8 00 యువవాణి 9 30 కరెంట్ ఎఫైర్స్: 10 00-మ్ వెంకట్రావ్ల లాగవతారి చే హరికథ: 11.10 ప్రసార సమాప్తి.

మాకోట పూర్వం ఆకొండ మీద వుండేది! ప్రస్తుతం నిరాడంబరంగా వుండాలని వూరిమధ్యనే ఒక కుటీరం వేసుకొని నివసిస్తుకాము!

కోళ్ళ వెంకయ్య కోతలు!.. కవ్వించే గిలిగింతలు!!

అమృతాభిషేకం..
ఈనాటి బంధం
దర్శకత్వం: కె.యస్. ఆర్ దాస్
నిర్మాతలు: అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకటరావు
ఫనాటిదో
శ్రీ ఫిలింస్

గెలుపొందండి లేదా గెలుపొందకపోవచ్చు

బ్యాంక్‌చే గ్యారంటీ చేయబడిన
మీ సేవింగ్ సొమ్ము మీరు వాపసు పొందుతారు!!

మీరు గెలుపొందకపోయినా
ప్రత్యేక బోనసుగా రు. 200/- లు, అపైన మీ సేవింగ్స్ పొందుతారు

త్వరపడండి - ఇప్పుడే వెళ్ళండి - పరిమిత సభ్యత్వం మాత్రమే !!

'తిరుమల గ్రూపు' 7-7-1977 తేదీ నాటికి
లేదా ఆలోపు ముగుస్తుంది

మీ సమీపమున గల గుజరాత్ సేవింగ్స్ బ్రాంచి - లేదా ఏజెంట్‌ను సంప్రతించండి/ వ్రాయండి - లేదా ఆంధ్రాబ్యాంక్‌యొక్క ఏ బ్రాంచినుండి అయినా ఎటి అదనపు చార్జీ లేకుండా డిమాండ్ డ్రాఫ్టు కొనండి - లేదా ఏ బ్యాంకుయొక్క డిమాండ్ డ్రాఫ్టు ద్వారా మనీఆర్డరు ద్వారా ఇండియా పోస్టలు ఆర్డరు ద్వారా లేక నగదుగా చెల్లించండి.

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 5-1-751, బ్యాంక్‌స్ట్రీట్ కోటి, తాజ్ హోటల్ ఎదురుగా హైదరాబాద్-1, ఫోన్ 53706
2] గాంధీనగర్, కొబవారి బిల్డింగ్ బివెంట్‌రోడ్, విజయవాడ-3, ఫోన్ 72152
3] 46-22-5 మెడపైన, స్టేషన్‌రోడ్, విశాఖపట్నం. 530016
4] 1 6.51 మార్కెట్‌రోడ్, క్లాక్‌టవర్ దగ్గర జగిత్యాల (పోస్టు), కరీంనగర్ జిల్లా
5] డాక్టర్ సులేదార్స్ క్లినిక్, గాంధీ చౌక్, విజయవాడ.
6] 1.6.5 లక్ష్మీరోడ్, కరీంనగర్
7] రాష్ట్రపతిరోడ్, గాయ బిల్డింగ్ నల్గొండ.
8] 3 8 27 పాతబజార్, మహబూబ్‌నగర్.
9] టౌన్ నెం. 23.11-40 నెల్లూరు బిల్డింగు, ఎలూరు బజారు గుంటూరు-3.
10] 18/177 నెహ్రూరోడ్, కర్నూలు
11] 8 24 151 కె.వి.పి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.
12] 71 చంద్రలోక్ బిల్డింగ్ III వరోజినీదేవి రోడ్డు కోరమండల్ ఎదురుగా, సికింద్రాబాద్ 500003
13] పి. అస్. బిల్డింగు మెయిన్‌బజార్, కాకినాడ.
14] పి. వి. ఎన్. మానషన్, కేపి పినాపీడి చిత్తూరు
15] బస్టాండ్‌వద్ద పి.ఓ నిర్మల్
16] 21/186 వకార్ వకీల్ సాహెబ్ వీధి. కడప.
17] 31-1.238 బ్రంక్‌రోడ్ ఒంగోలు
18] శంకర్ భవన్, రింగురోడ్డు శ్రీకాకుళం.
19] 7 142 వకాడ్‌రోడ్డు అనంతపూర్
20] 15 జె.వి మున్సిపల్ బిల్డింగ్, బ్రాంకురోడ్డు నెల్లూరు
21] 5 పెద్దమీద - అన్నపూర్ణా మార్కెట్, బరంపురం.
22] 8 3 51 సుందర్‌టాకీస్ రోడ్ సుందరీ భవన్, అమ్మం-507001
23] శ్రీ గణేష్ భవన్, మొదటి అంతస్తు చౌరాస్తాదగ్గర హనుమకొండ, వరంగల్ జిల్లా 506001

భారతదేశమంతటా బ్రాంచీలు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004 R. No. 3118 57.